# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manationalistvoice.com epaper.manationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 208 | 03 సోమవారం, ఆగస్టు 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


### యూపీలో బీజేపీ అధికారంలో వచ్చిన తర్వాత

## 26,000 స్కూళ్లు మూసేశారు

**లక్నో: 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**



ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 26,000 ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీలైన 'పీడీఏ' వర్గాల పిల్లలకు విద్యను దూరం చేయడమే ఈ చర్య ఉద్దేశమని ఆయన విమర్శించారు. ఆదివారం లక్నోలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. అధికారిక గణాంకాల ప్రకారం బీజేపీ అధికారంలోకి వచ్చిన 2017 మార్చి నాటికి ఉత్తరప్రదేశ్‌లో 1,13,938 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఉండేవని తెలిపారు. అయితే అప్పటి నుంచి 26,000కు పైగా పాఠశాలలు మూతపడ్డాయని ఆరోపించారు. మిగతా 2లో

## లష్కర్ బోనాల జాతర షురూ

### ఉజ్జయిని మహంకాళి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**హైదరాబాద్ 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**



లష్కర్ బోనాలు అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. ఆలయానికి వస్తున్న భక్తులతో పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి.ఇదిలా ఉంటే.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు తొలి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించారు. కాగా, భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సాధారణ భక్తుల కోసం మూడు క్యూలైన్లు, బోనాలు సమర్పించేందుకు వచ్చిన భక్తుల కోసం రెండు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. అలాగే వీఐపీలకు మరో క్యూలైన్ ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక సెంటర్లను ఏర్పాటుచేశారు. బందోబస్త్‌లో సుమారు 1500 మంది పాల్గొన్నట్లు తెలుస్తోంది. మిగతా 2లో

## భూమికి ఆధార్ లాంటి 'భూధార్' నంబర్ మంత్రి పొంగులేటి

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్న మంత్రి

భూ అక్రమ లావాదేవీలపై త్వరలో ఫాస్ట్ ట్రాక్ విచారణ జరుపుతామని వెల్లడి

ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో 'భూధార్' నంబర్ కేటాయిస్తామన్న పొంగులేటి

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధుల కొరత ఉండదని హామీ

**హైదరాబాద్ న్యూఢిల్లీ 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వేదికగా జరిగిన భూ అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హెచ్చరించారు. పేదల భూములను అక్రమంగా చేజిక్కించుకున్న వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ అక్రమాలపై త్వరలోనే ఫాస్ట్ ట్రాక్ విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిగతా 2లో



## కులాలకు అతీతంగా జరిపే అద్భుత పండుగ బోనాలు: కేటీఆర్

**హైదరాబాద్ 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**

సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిగతా 2లో



## ఇరాన్‌తో యుద్ధం

### కీలక నిర్ణయం తీసుకున్న డొనాల్డ్ ట్రంప్

**అమెరికా 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**



ఇరాన్ పై యుద్ధం విష యం లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసు కున్నారు. ఆ దేశంపై తలపెట్టిన సైనిక దాడి ప్రణా ళికలను రద్దు చేసుకోనున్నట్లు వెల్లడించారు. హర్మూజ్ జలసంధి ను తిరిగి పూర్తిగా తెరవడం, ఇరాన్ అణు ముప్పును అంతం చేయడం వంటి అంశాలతో కూడిన ప్రతి పాదిత ఒప్పందాన్ని ఖరారు చేయడానికి మరింత సమయం కావాలని ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలు కోరినట్లు తెలిపారు. మిగతా 2లో

## రెండేళ్ల అజ్ఞాతం వీడనున్న హసీనా

### ఆగస్టు 5న ఏం చెబుతారామె..!

02



## ఏపీ అభివృద్ధిలో ఆస్ట్రేలియా భాగస్వామ్యం

### మంత్రి లోకేశ్ చొరవతో 4 ఎంఓయూలు

ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య నాలుగు కీలక రంగాల్లో వ్యూహాత్మక ఒప్పందాలు

గతంలో మంత్రి లోకేశ్ పర్యటనకు కొనసాగింపుగా కుదిరిన ఎంఓయూలు

ఏపీలో సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు

ఆటిజం విద్య, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

యువతకు ప్రపంచస్థాయి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమన్న మంత్రి లోకేశ్

**ఆంధ్రప్రదేశ్ 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**



ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య సంబంధాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఇరుప్రాంతాల మధ్య అభివృద్ధి, నైపుణ్యం, ఆవిష్కరణలే లక్ష్యంగా నాలుగు కీలక రంగాల్లో వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. మిగతా 2లో

## స్వర్ణ సంబరం

### కామన్వెల్త్‌లో భారత్ జైత్రయాత్ర

- బాక్సింగ్‌లో ఏడు స్వర్ణాలతో చరిత్ర సృష్టించిన భారత బాక్సర్లు
- జూడో, పారా అథ్లెటిక్స్, అథ్లెటిక్స్‌లోనూ పతకాల వర్షం
- మొత్తం 39 పతకాలతో నాలుగో స్థానంలో భారత్.. స్వర్ణాల జోరు కొనసాగింపు

కామన్వెల్త్ క్రీడల్లో భారత క్రీడాకారులు స్వర్ణ పతకాల వర్షం కురిపిస్తూ దేశ కీర్తిని అంతర్జాతీయ వేదికపై మరోసారి చాటిచెప్పారు. ఒకే రోజు ఎనిమిది స్వర్ణ పతకాలు సాధించిన భారత్, మొత్తం 39 పతకాలతో పతకాల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది.



## కేటీఆర్ బహిరంగ లేఖ..!

### ఇంజనీర్లపై రేవంత్ రెడ్డి అభ్యంతరకర కామెంట్స్‌కు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి..

**న్యూఢిల్లీ 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**

ఇంజనీరింగ్ విద్యార్థులనుద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అభ్యంతరకర కామెంట్స్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, పార్టీ నేత రాహుల్‌కు కేటీఆర్ ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ఇంజనీరింగ్ విద్యార్థులను, ఇంజనీర్లను "క్రిమినల్ వేస్ట్" అన్న ముఖ్యమంత్రి కామెంట్స్‌పై రాహుల్ మౌనం వీడి క్షమాపణ చెప్పాలని, లేదంటే రేవంత్ వ్యాఖ్యలను సమర్థించినట్టే అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తేల్చి చెప్పారుఇంజనీర్లు, భారతదేశ ఇంజనీర్లు ప్రపంచ కంపెనీలను నడుపుతుంటే, అంతరిక్షంలోకి రాకెట్లను పంపుతుంటే అలాంటి వారిని "క్రిమినల్ వేస్ట్" అని రేవంత్ రెడ్డి అంటున్నారని, దేశ ప్రగతికి పాటుపడుతూ లక్షల మందికి ఉద్యోగ మిగతా 2లో



మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు

## లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి

- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్
- ప్రభుత్వం తరఫున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ
- ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క
- అంగరంగ వైభవంగా జరుగుతున్న లష్కర్ బోనాల జాతర

**హైదరాబాద్ 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**

సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మిగతా 2లో






## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా 100 వారాల జాతీయస్థాయి కార్యక్రమం

### - ప్రారంభించిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**

దేశంలో పెరిగిపోతున్న మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం నూతన కార్యక్రమాన్ని ప్రారంభించింది. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్' పేరుతో సాగే 100 వారాల జాతీయస్థాయి కార్యక్రమాన్ని ఆదివారం ప్రధాని మోదీ న్యూఢిల్లీలో ప్రారంభించారు. దేశ యువత మాదకద్రవ్యాల వినియోగాన్ని వీడాలని, డ్రగ్ ఫ్రీ ఇండియా నిర్మాణంలో పాలుపంచుకోవాలని యువతను మోదీ కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రతివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజల్ని భాగస్వాముల్ని చేస్తామని ప్రధాని అన్నారు. దేశాభివృద్ధికి, లక్ష్యాలు నెరవేర్చుకునేందుకు మానసికంగా, శారీరకంగా ధృడత్వం కలిగిన యువత అవసరమని మోదీ అభిప్రాయపడ్డారు. 'జన్ భాగిదారి' పేరుతో మొదట 100 వారాల ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. మిగతా 2లో

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా 100 వారాల జాతీయస్థాయి కార్యక్రమం.. ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

దీనిలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పలు స్పోర్ట్ ఈవెంట్‌లు, వాకథాన్స్, మెడిటేషన్ క్యాంపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, వీధి నాటకాలు, చర్చలు, ఆర్ట్ కాంపిటీషన్స్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ వంటివి నిర్వహిస్తారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే దుష్ప్రభావాల్ని వివరిస్తారు. వ్యక్తులు, కుటుంబాలు, సమాజం, దేశం అంతా కలిసి సంయుక్తంగా డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కోవాలని మోదీ పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం విషయంలో అప్రమత్తంగా, బాధ్యతగా ఉండాలని మోదీ కోరారు. డ్రగ్స్ రహిత భారత దేశం కోసం రాబోయే 100 ఆదివారాలు, 100 కీలక నిర్ణయాలు, చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల తాత్కాలిక శక్తి లభిస్తుందని, కానీ, వీటివల్ల కెరీర్లు, కుటుంబాలు నాశనం అవుతాయని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్‌కు బానిసై కోరుకుంటున్న వారిపై వివక్ష చూపకూడదని, వారికి తగిన గౌరవం ఇచ్చి, జీవితంలో ఎదిగేందుకు ఇంకో అవకాశం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. కుటుంబ సభ్యులు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలుగా మారితే, సమాజం ఏమనుకుంటుందో అనే భ్రమతో ఆ విషయాన్ని దాచిపెట్టకూడదని కూడా ప్రధాని సూచించారు. దీని బదులు వారికి వైద్య సహాయం అందించి, ఆ అలవాటు నుంచి బయటపడేలా చేయాలని కోరారు. డ్రగ్స్ సరఫరా చేసే వారి విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిరంతరం కోట్లాది రూపాయల విలువైన డ్రగ్స్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని వెల్లడించారు.

# కేటీఆర్ బహిరంగ లేఖ..!

## ఇంజనీర్లపై రేవంత్ రెడ్డి అభ్యంతరకర కామెంట్స్‌కు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి..

మొదటిపేజీ తరువాయి

ఉపాధిని అందిస్తున్న ఇంజనీర్లను రేవంత్ అవమానపరిచారని కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ పైన స్పందించాల్సిన నైతిక, రాజకీయ బాధ్యత రాహుల్ గాంధీపై ఉందని. ఈ అంశంలో రాహుల్ గాంధీ మౌనంగా ఉండడం అంటే రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సమర్థించినట్లే అని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రితో పాటు ఇంతటి దిగజారుడు ముఖ్యమంత్రిని రాష్ట్రంలోకి పంపిన రాహుల్ గాంధీ సైతం రాజీనామా చెప్పాలని ఆయన డిమాండ్. చేశారు.'నేటి యువత రేపటి భారతదేశ నిర్మాతలు' అన్న విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలని కేటీఆర్ సూచించారు. యువతతో పెట్టుకుంటే ఏమైందో రాహుల్ గాంధీ నానమ్మ ఇందిరమ్మకు ఎమర్జెన్సీ సమయంలో, తెలంగాణ ఉద్యమ సమయంలో యూపీఏ ప్రభుత్వానికి తెలుసని ఆయన గుర్తు చేశారు. యువత తలుచుకుంటే తమ పార్టీ మెడలు ఎలా వంచుతారో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గుర్తుంచుకోవాలి. తెలంగాణ యువత ఓట్లు అడిగి వారిని మభ్యపెట్టిన రాహుల్ గాంధీకి తన నైతిక బాధ్యతను గుర్తు చేయడానికే ఈ లేఖ రాస్తున్నా. రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ పైన స్పందించాల్సిన నైతిక, రాజకీయ బాధ్యత రాహుల్ గాంధీపై ఉన్నది. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, నైతికతడ యువతకు దక్కాల్సిన గౌరవం వంటి అంశాలపైన మాట్లాడే అర్హత కోల్పోయారు. యువత గురించి రాహుల్ గాంధీ చెప్పే ఊకదంపుడు ప్రసంగాలకు భిన్నంగా రేవంత్ రెడ్డి విద్యార్థులను, ఇంజనీర్లను, టీచర్లను క్రిమినల్ వేస్ట్ అంటున్నాడు. ఇప్పటిదాకా రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని క్షమాపణ చెప్పాలని ఆదేశించకపోవడం, రేవంత్ రెడ్డి తరఫున రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పకపోవడంఢ ఆ వ్యాఖ్యలను సమర్థించినట్లే. కేవలం ప్రసంగాలతో నాయకత్వం స్థాయి పెరగదని రాహుల్ గాంధీ గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ విధానాలతోనే చేసిన తప్పులను సరిదిద్దుకోవడంతోనే పెరుగుతుందని గుర్తించి రాహుల్ గాంధీ స్పందించాలి. తమ పార్టీ ముఖ్యమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలకు విద్యార్థులకు, గురువులకు, ఇంజనీర్లకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తనకు సంబంధం లేదని రాహుల్ గాంధీ చెప్పజాలడు. యువత గురించి ఊకదంపుడు ప్రసంగాలు చేసే హక్కు రాహుల్ గాంధీకి లేదు. . ఇదే తెలంగాణ యువత కేసీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నారని రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలి. దేశ ప్రగతికి పాటుపడుతున్న ఇంజనీర్లు క్రిమినల్ వేస్ట్ అనడమే కాంగ్రెస్ పార్టీ విధానమా? రాహుల్ చెప్పాలి. తెలంగాణ యువత మీ ముఖ్యమంత్రి చేస్తున్న అడ్డమైన వ్యాఖ్యలను గమనిస్తోంది, గుర్తుంచుకుంటుంది. రేవంత్ రెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులనే కాకుండా ఇంజనీరింగ్ టీచర్లను తప్పుగా మాట్లాడారు. యువతపైన, విద్యార్థులపైన అడ్డగోలుగా నోరు పారేసుకోవడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది. తెలంగాణ యువత ఆత్మగౌరవం పైన, ఆత్మవిశ్వాసం పైన రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు. దేశ ప్రగతి కోసం తమ జీవితాన్ని ధారపోస్తున్న అధ్యాపక గురువులను కూడా రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడారు రేవంత్ రెడ్డి గతంలో ఇలాగే యూనివర్సిటీ విద్యార్థులను “బీరు బిర్యానీ బ్యాచ్” అన్నారు. వారి రాజకీయ ఉద్యమాలను తక్కువ చేసి మాట్లాడారు. ఎవరు ప్రశ్నిస్తే వారిని తిట్టడం రేవంత్‌కి అలవాటు అయింది. విద్యార్థులను, ఇంజనీర్లను, టీచర్లను క్రిమినల్ వేస్ట్ అంటున్నాడు. రేవంత్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యలే కాబట్టి, రాహుల్ గాంధీ అన్ కండిషనల్ క్షమాపణ విద్యార్థులకు, యువతకు చెప్పాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వెంటనే విద్యార్థులకు, గురువులకు క్షమాపణ చెప్పాలి. ఇంజనీర్లు, గురువులు క్రిమినల్ వేస్ట్ కాదుఢ యువతను అడుగడుగునా, నిలువునా మోసం చేసిన కాంగ్రెస్సే అసలు సిసలు క్రిమినల్ వేస్ట్! విద్యార్థులను, ఇంజనీర్లను క్రిమినల్ వేస్ట్ అన్న రేవంత్ మాటలు ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ మాటలే. ఇప్పటికే మీ హామీల పేరుతో మోసపోయిన యువత అన్ని గుర్తుంచుకుంటుంది. సరైన సమయంలో తగిన సమాధానం చెబుతుందని గుర్తుంచుకోవాలి అని తన లేఖలో కాంగ్రెస్ పార్టీని కేటీఆర్ హెచ్చరించారు.

మొదటిపేజీ తరువాయి

# కులాలకు అతీతంగా జరిపే అద్భుత పండుగ బోనాలు: కేటీఆర్

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కేటీఆర్‌కు తలసాని శ్రీనివాస్ యాదవ్ శాలువా కప్పి సత్కరించారు. కేటీఆర్‌కు జ్ఞాపికను బహూకరించారు. కులాలకు అతీతంగా జరిపే అద్భుతమైన పండుగ బోనాలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అమ్మకు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటామని తెలిపారు. కానీ సమైక్య రాష్ట్రంలో బోనాలను పట్టించుకోలేదని.. రాష్ట్ర పండుగ్గా గుర్తించలేదని గుర్తుచేశారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ బోనాలకు రాష్ట్ర పండుగ హోదా కల్పించారని అన్నారు. తెలంగాణ సాధించిందే ఆ తల్లి ఆశీస్సులతోనని కేసీఆర్ చెప్పారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గుడికి రూ.25 కోట్ల నిధులు విడుదల చేశామని తెలిపారు. ఆలయ కమిటీలకు డబ్బులిచ్చి.. పండుగలను ఘనంగా నిర్వహించామని చెప్పారు.రాష్ట్రంలో వర్షాలు బాగా పడాలని తల్లికి మొక్కుతున్నామని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రం పచ్చగా ఉండాలని, రైతులు బాగుండాలని అమ్మను వేడుకున్నామని చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# ఇరాన్‌తో యుద్ధం

## కీలక నిర్ణయం తీసుకున్న డొనాల్డ్ ట్రంప్

ఒప్పందం వేగంగా ఖరారైతేనే అమెరికా దాడులకు విరామం కొనసాగుతుందని ట్రంప్ పేర్కొన్నారు. 'రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఎన్నడూ చూడని స్థాయిలో సైనికశక్తితో ఇరాన్‌పై దాడి చేయడానికి అమెరికా సన్నద్ధంగా ఉన్నది. మేము కొట్టే దెబ్బకి ఇక భరించలేమని వారు మమ్మల్ని వేడుకుంటారు. అయినప్పటికీ టెహ్రాన్‌పై దాడులు నిలిపివేయాని నిర్ణయించుకున్నా. ఒప్పందంలోని అంశాలపై ఒక అవగాహనకు వచ్చినందున దాడులను నిలిపివేయాలని ఇరాన్ సహా, గల్ఫ్ దేశాలు మమ్మల్ని కోరాయి. దాంతో ప్రపంచ ప్రయోజనాలను, ఇరాన్ మనుగడను దృష్టిలో పెట్టుకొని దాడులను తాత్కాలికంగా ఆపివేస్తున్నాం. యుద్ధాన్ని ముగించి ఇరాన్‌తో ఒప్పందం చేసుకోవడానికి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా అంగీకరించారు' అని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో వెల్లడించారు. అయితే ఈ విషయంపై ఇజ్రాయెల్ ఎలాంటి బహిరంగ ప్రకటన చేయలేదు. ఈ వారాంతంలో తమ దేశంపై ఎలాంటి సైనిర చర్యలకు పాల్పడవద్దని ఇరాన్ శనివారం అమెరికాను హెచ్చరించింది. ఒకవేళ అగ్రరాజ్యం దాడులకు పాల్పడితే తమ ప్రతీకారం తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నది. సౌదీ అరేబియా, యూఏఈలోని చమురు క్షేత్రాలతోపాటు ఖతార్, ఇజ్రాయెల్‌లోని గ్యాస్ క్షేత్రాలను బూడిద చేస్తామంది. ఈ క్రమంలోనే అమెరికా నుంచి తాజా ప్రకటన వెలువడింది. మరోవైపు ఒప్పందంలోని అంశాలపై ఖతార్, పాకిస్థాన్ విడివిడిగా అమెరికా, ఇరాన్ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి.

మొదటిపేజీ తరువాయి

# లష్కర్ బోనాల జాతర షురూ

## ఉజ్జయిని మహంకాళి ఆలయానికి పోటెత్తిన భక్తులు

కాగా, లష్కర్ జాతర సందర్భంగా ఇవాళ అమ్మవారికి బోనాలు సమర్పించగా.. రేపు సోమవారం నాడు రంగం, అంబారీపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

ఇదిలా ఉంటే.. లష్కర్ బోనాల దృష్ట్యా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేస్తున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో 4వ తేదీ వరకు ఆలయం చుట్టూ రెండుకిలోమీటర్ల పరిధిలో ట్రాఫిక్ మళ్లింపులు, ఆంక్షలు అమలు చేస్తున్నామని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. జాతర సందర్భంగా 1వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంటల నుంచి 4వ తేదీ ఉదయం వరకు పొగాకుబజార్, హమాలీ విగ్రహం నుంచి మహంకాళి ఆలయానికి వెళ్లే రహదారులు, సుభాష్‌రోడ్ , హిల్ స్ట్రీట్, అడవియ్య క్రాస్‌రోడ్స్ నుంచి మహంకాళి ఆలయానికి వెళ్లే దారి, జనరల్‌బజార్ నుంచి మహంకాళి ఆలయానికి వెళ్లే దారిని మూసివేస్తామని చెప్పారు. ముఖ్యంగా కర్బాలాక్రాస్రోడ్స్ వద్ద చిల్డ్రన్‌పార్క్ నుంచి వచ్చే వాహనాలను రాణిగంజ్‌వైపు మళ్లిస్తారు. రాణిగంజ్‌క్రాస్‌రోడ్స్ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వైపు కర్బాలా మైదాన్ నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు,సాధారణ వాహనాలు రాణిగంజ్ క్రాస్‌రోడ్స్ వద్ద మినిస్టర్ రోడ్డు , గోపాలపురం లైన్ మీదుగా రైల్వేస్టేషన్‌కు వెళ్లాలి.

మొదటిపేజీ తరువాయి

# స్వర్ణ సంబరం.. కామన్వెల్త్‌లో భారత్ జైత్రయాత్ర

కామన్వెల్త్ క్రీడల్లో భారత క్రీడాకారులు స్వర్ణ పతకాల వర్షం కురిపిస్తూ దేశ కీర్తిని అంతర్జాతీయ వేదికపై మరోసారి చాటిచెప్పారు. ఒకే రోజు ఎనిమిది స్వర్ణ పతకాలు సాధించిన భారత్, మొత్తం 39 పతకాలతో పతకాల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ విజయాల్లో బాక్సింగ్ జట్టు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొత్తం పది పతకాలు సాధించిన భారత బాక్సర్లు అందులో ఏడు స్వర్ణాలు గెలిచి కామన్వెల్త్ చరిత్రలోనే అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేశారు. మహిళల విభాగంలో జాస్మిన్ లాంబోరియా, ప్రీతి పవార్, ప్రియా సంగ్వాన్, సాక్షి చౌదరి, అరుంధతి చౌదరి స్వర్ణ పతకాలు సాధించగా, పురుషుల విభాగంలో సచిన్ శివాచ్, అంకుష్ పంమాల్ బంగారు పతకాలు అందుకున్నారు. లోవ్లినా బోర్గోహైన్, జారుమణి సింగ్, సరేంద్ర బెర్వాల్ రజతాలతో మెరిశారు. 2018 గోల్డ్ కోస్ట్ కామన్వెల్త్ క్రీడల్లో సాధించిన ఏడు పతకాల రికార్డును ఈసారి అధిగమించి భారత బాక్సింగ్ జట్టు కొత్త చరిత్ర లిఖించింది. జూడోలో ఉన్నతి శర్మ కాంస్యం గెలవగా, హర్ష్ సింగ్, అస్మిక దే స్వర్ణాలు, యామిని మౌర్య రజతంతో భారత్ పతకాల సంఖ్యను పెంచారు. పారా అథ్లెటిక్స్‌లో పురుషుల ఎఫ్–57 షాట్‌పుట్‌లో సోమన్ రాజా స్వర్ణం, శుభమ్ జుయల్ రజతం సాధించగా, మొత్తం మూడు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్యాలతో భారత బృందం ఏడు పతకాలు కైవసం చేసుకుంది. అథ్లెటిక్స్‌లో గుల్వీర్ సింగ్ 5,000 మీటర్లలో కాంస్యం గెలిచి, ఇదే క్రీడల్లో 10,000 మీటర్ల రజతంతో కలిపి ఒకే కామన్వెల్త్ ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్‌గా నిలిచాడు. ట్రిపుల్ జంప్‌లో ప్రవీణ్ చిత్రవేల్ రజతం, సెల్వ ప్రభు తిరుసుదన్ కాంస్యం సాధించి భారత ఖాతాలో మరో రెండు పతకాలు జమ చేశారు. తన విజయాన్ని తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నట్లు సెల్వ ప్రభు భావోద్వేగంగా వెల్లడించగా, రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను ఆసియా క్రీడల్లోనూ సత్తా చాటడమే తదుపరి లక్ష్యమని ప్రవీణ్ పేర్కొన్నాడు. స్వర్ణాల జోరుతో దూసుకెళ్తున్న భారత జట్టు ఇదే ఊపు కొనసాగిస్తే కామన్వెల్త్ క్రీడల్లో మరో స్వర్ణ అధ్యాయాన్ని లిఖించడం ఖాయంగా కనిపిస్తోంది.

మొదటిపేజీ తరువాయి

# రెండేళ్ల అజ్ఞాతం వీడనున్న హసీనా..

## ఆగస్టు 5న ఏం చెబుతారామె..!

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కు రెండేళ్ల తర్వాత అజ్ఞాతం వీడబోతున్నారు. స్వదేశంలో అల్లర్ల కారణంగా పదవి కోల్పోయి ప్రాణభయంతో భారత్‌ను శరణుకోరిన ఆమె ప్రపంచానికి కొన్ని విషయాలు చెప్పనున్నారు. ఢిల్లీలో ఆగస్టు 5వ తేదీ బుధవారం హసీనా వర్చువల్‌గా మాట్లాడనున్నారు. డిసెంబర్‌లో తిరిగి సొంతగడ్డకు వెళ్లాలని అనుకుంటున్నా అని ఇదివరకే ప్రకటించిన మాజీ ప్రధాని తన రాజకీయ, భవిష్యత్ ప్రణాళికల గురించి ఆసక్తికర విషయాలు పంచుకునే అవకాశముంది. అవామీ లీగ్ అధినేత్రిగా 16 ఏళ్లు బంగ్లాదేశ్ ప్రధాని పదవిలో కొనసాగిన షేక్ హసీనాకు అక్కడి న్యాయస్థానం ఉరిశిక్ష విధించిన విషయం తెలిసిందే. పైగా అవామీ లీగ్ పార్టీపై నిషేధంతో పాటు హసీనా పాస్‌పోర్టు రద్దు చేసింది ప్రభుత్వం. దాంతో, తిరిగి స్వదేశం వెళ్లాలనుకుంటున్న ఆమెకు పరిస్థితులు అనుకూలంగా లేవు. ఈ నేపథ్యంలో డిసెంబర్‌లో స్వదేశం వెళ్లేందుకు సిద్ధమవుతున్న షేక్ హసీనా తొలిసారి వర్చువల్‌గా మాట్లాడబోతున్నారు.

మొదటిపేజీ తరువాయి

# లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి.. మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు

అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.



మొదటిపేజీ తరువాయి

# యూపీలో బీజేపీ అధికారంలో వచ్చిన తర్వాత 26,000 స్కూళ్లు మూసేశారు

అత్యధికంగా లఖింపూర్ ఖేరీలో 758, సీతాపూర్‌లో 650, ప్రయాగ్‌రాజ్‌లో 638, సీఎం ఆదిత్యనాథ్ సొంత జిల్లా అయిన గోరఖ్‌పూర్‌లో కూడా సుమారు 500 ప్రాథమిక స్కూళ్లను మూసివేసినట్లు అఖిలేష్ యాదవ్ విమర్శించారు. వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనారిటీలైన 'పీడీఏ' వర్గాల పిల్లలకు విద్యను దూరం చేయడమే ఈ చర్య ఉద్దేశమని ఆయన మండిపడ్డారు.కాగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య 2017లో 1.17 కోట్లు ఉండగా, 2026 నాటికి అది సుమారు 89 లక్షలకు తగ్గిందని అఖిలేష్ యాదవ్ తెలిపారు. ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య 2017లో సుమారు 4 లక్షల నుంచి ప్రస్తుతం 3.40 లక్షలకు తగ్గిందన్నారు. దాదాపు 81,000 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం ఇష్టం లేని కారణంగానే ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను తగ్గిస్తోందని ఆరోపించారు.మరోవైపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేత బాలికల విద్యను దెబ్బతీసిందని అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. ఈ పాఠశాలల్లో చదువుతున్న బాలికల సంఖ్య 2017 మార్చిలో 61.57 లక్షల నుంచి ఇప్పుడు సుమారు 45 లక్షలకు పడిపోయిందని చెప్పారు. వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ ప్రాథమిక మౌలిక సదుపాయాలు లేవని విమర్శించారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో పాఠశాలల మూసివేత, తగ్గుతున్న విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయుల ఖాళీలు, ప్రాథమిక పాఠశాలల్లోని అధ్వాన్నమైన సౌకర్యాల వంటి అంశాలపై బీజేపీ ప్రభుత్వాన్ని సమాజ్‌వాదీ పార్టీ నిలదీస్తుందని అఖిలేష్ యాదవ్ తెలిపారు. విద్యతో పాటు పరీక్షా పత్రాల లీకేజీ, శాంతిభద్రతలు, అవినీతి ఆరోపణలపై కూడా తమ పార్టీ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని ఆయన అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# భూమికి ఆధార్ లాంటి 'భూధార్' నంబర్ మంత్రి పొంగులేటి

గతంలోని ధరణి వ్యవస్థ నుంచి ప్రస్తుత 'భూ భారతి' వరకు జరిగిన ప్రతి లావాదేవీని క్షుణ్ణంగా పరిశీలిస్తామని మంత్రి వివరించారు. తమ ప్రభుత్వం కొత్తగా ఒక్క అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితా (ప్రొహిబిటెడ్ లిస్ట్)లో చేర్చలేదని, గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన జాబితాపై ప్రస్తుతం సమగ్ర సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 276 గ్రామాల్లో భూముల రీ–సర్వే ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. భవిష్యత్తులో ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో విశిష్ట 'భూధార్' నంబర్‌ను కేటాయించనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు.అసైన్డ్ భూముల సమస్యల శాశ్వత పరిష్కారానికి త్వరలోనే స్పష్టమైన, సమగ్రమైన విధానాన్ని తీసుకువస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. అదే సమయంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం రాజీపడబోదని తేల్చిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదల ఆలస్యమైనప్పటికీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు క్రమం తప్పకుండా చెల్లింపులు జరుపుతామని ఆయన భరోసా ఇచ్చారు. భూముల విలువ సవరణ అనంతరం రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం 10 నుంచి 20 శాతం మేర పెరిగిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా సుమారు రూ.18 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఏపీ అభివృద్ధిలో ఆస్ట్రేలియా భాగస్వామ్యం.. మంత్రి లోకేశ్ చొరవతో 4 ఎంఓయూలు

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి, బహుళ సాంస్కృతిక వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్‌ల సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. గతేడాది తాను ఆస్ట్రేలియాలో జరిపిన పర్యటన సందర్భంగా జరిగిన చర్చలకు ఇది కార్యాచరణ రూపమని మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా తెలిపారు.మంత్రి నారా లోకేశ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఒప్పందాలు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కుదిరాయి. ముఖ్యంగా క్లీన్ ఎనర్జీ, అత్యాధునిక తయారీ, సమ్మిళిత విద్య, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో ఈ భాగస్వామ్యం కీలకం కానుంది. ప్రతిభ, ఆవిష్కరణ, ఉమ్మడి శ్రేయస్సు పునాదులపై ఆంధ్రప్రదేశ్–ఆస్ట్రేలియా భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఈ ఒప్పందాలు దోహదపడతాయని లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా బృందం సీఎం చంద్రబాబుతోనూ సమావేశమైంది. సౌరశక్తి హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్, ఆవిష్కరణల హబ్‌గా మార్చే దిశగా తొలి అడుగు పడింది. ఐఐటీ తిరుపతి, ఏపీ ప్రభుత్వానికి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (జశీజుజు), సిడ్నీకి చెందిన యూఎన్ఎస్ డబ్ల్యూ యూనివర్సిటీ సంయుక్తంగా ఏపీలో “సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్“ ఏర్పాటు చేయనున్నాయి. దీని ద్వారా అత్యాధునిక సోలార్ పీవీ తయారీ, రీసైక్లింగ్, పరిశ్రమ ఆధారిత పరిశోధన, ఫ్యాకల్టీ అభివృద్ధి, ప్రపంచస్థాయి నైపుణ్య శిక్షణపై దృష్టి సారిస్తారు.

# 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు అడిగితే "క్రిమినల్ వేస్ట్" అంటారా సీఎం రేవంత్ రెడ్డి గారూ?

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్



రాష్ట్రంలోని 30 లక్షల మంది విద్యార్థులు తమకు రావాల్సిన ₹15,000 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తే వారిని "క్రిమినల్ వేస్ట్"గా అభివర్ణించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకారానికి, విద్యార్థుల పట్ల ఆయనకున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం రోజున కరీంనగర్లో ప్రవీణ్ రెడ్డి మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులు తమ హక్కులను అడిగితే అవమానించడం కాదుడ వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విద్యార్థులనే నిందించే స్థాయికి దిగజారిందని విమర్శించారు. రెండున్నరేళ్లుగా విద్యాశాఖ మీ దగ్గరే ఉంది. ఈ కాలంలో విద్యా నాణ్యతను పెంచేందుకు తీసుకున్న ఒక్క సంస్కరణను అయినా చెప్పగలరా? ప్రభుత్వ పాఠశాలలుబలోపేతమయ్యాయా? విశ్వవిద్యాలయాల్లో ఖాళీలు భర్తీ అయ్యాయా? ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించారా? స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందాయా? నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించారా? అని ప్రశ్నించారు.

సమస్యలను పరిష్కరించలేక, ప్రశ్నించే విద్యార్థులనే "క్రిమినల్ వేస్ట్"గా ముద్ర వేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసహన వైఖరికి నిదర్శనమన్నారు. తెలంగాణ యువతను అవమానించే హక్కు ముఖ్యమంత్రికి లేదని స్పష్టం చేశారు.తక్షణమే "క్రిమినల్ వేస్ట్" వ్యాఖ్యలను ఉపసంహరించుకుని రాష్ట్ర విద్యార్థులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# కాళేశ్వరం కూళేశ్వరం కాదు.. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

## కాంగ్రెస్ మంత్రులకు గ్రావిటీపై అవగాహన లేదు బీఆర్ఎస్ నేతల ధ్వజం

కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ మంత్రులు చేస్తున్న విమర్శలు వారి అజ్ఞానానికి నిదర్శనమని మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్ మండిపడ్డారు. తెలంగాణ సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ఒక అద్భుత ప్రాజెక్టని, ఇది 'కూళేశ్వరం' కాదని.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మంత్రుల వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన 'కాళేశ్వరం బాట' కార్యక్రమంలో భాగంగా గులాబీ నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు.

మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తదితరులు కోటిలింగాల వద్ద ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్‌ను పరిశీలించారు. అనంతరం అక్కడి నుంచి మేడారం నంది పంప్‌హౌజ్, రామడుగు గాయత్రి పంప్‌హౌజ్‌ల వద్ద కాళేశ్వరం జలాల ఎత్తిపోతలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అసలు గ్రావిటీ అంటే ఏమిటో కూడా తెలియని మంత్రులు.. ప్రాజెక్టులపై ఇష్టానుసారంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.మేడిగడ్డ నుంచి గాయత్రి పంప్‌హౌజ్ వరకు గ్రావిటీ లేదంటూ కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి: 140 మీటర్లుమేడారం నంది పంప్‌హౌజ్: 230 మీటర్లురామడుగు గాయత్రి పంప్‌హౌజ్: 331 మీటర్లు రామడుగు వద్ద గాయత్రి పంప్‌హౌజ్‌లో 115 మీటర్ల ఎత్తుకు నీటిని లిఫ్ట్ చేసి, అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా మిడ్‌మానేరులోకి నీరు తరలివెళ్తుందని స్పష్టం చేశారు. తెలంగాణలో కరువుకు కాంగ్రెస్ పాలనే కారణమని ఆరోపించిన బీఆర్ఎస్ నేతలు.. మోటార్లు నిరంతరం ఆన్ చేసి, ఉత్తర తెలంగాణలోని జలాశయాలన్నింటినీ నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ కే కిరణ్ కుమార్ ఎన్నిక

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 2

ఖమ్మం, తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టి జి సీజీటి ఎ) రాష్ట్ర ఎన్నికలు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ క్లబ్ లో నిర్వహించారు, ఎన్నికలలో అధ్యక్షులు డా కే సురేందర్ రెడ్డి ప్యానెల్ తరుపున డా. కే కిరణ్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ ఎస్ ఆర్ & బిజె ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల ఖమ్మం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు రాష్ట్ర కార్యవర్గం లో ఖమ్మం జిల్లా నుండి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి కి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి కి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పి విజయ్ కుమార్ కార్యదర్శి సూరంపల్లి రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుంచి అవకాశం నుంచి కల్పించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు సభ్యుల యొక్క సమస్యల పరిష్కారంలో రాష్ట్ర కార్యవర్గంతో సమన్వయపరచుకుంటూ సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. డాక్టర్ కిరణ్ కుమార్ కి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాకీరుల్ల, జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎన్ మాధవరావు, డా పి రవికుమార్, శ్యామలాదేవి, డా కుక్కల కార్తీక్, డా వి బ్రహ్మం,డా. బూరుగు శ్రీనివాస్, డా డి సుజాత, పల్ల శ్రీనివాస్, డా రవీందర్ రెడ్డి, డా ఎస్ శ్యాంప్రసాద్, డా. ఎస్ బాబు, డా.పూర్ణచంద్రరావు, సిహెచ్ మల్లేష్, రామ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి రమేష్, డా. బి వెంకన్న, కొండలరావు, అనురాధ, విద్యా ప్రవీణ, తదితరులు అభినందనలు తెలియజేశారు.



# నందివనపర్తి గ్రామ మహంకాళి ఆలయంలో భక్తి శ్రద్ధలతో శ్రమదానం

## - గ్రామమంతా ఒక్కటిగా పాల్గొన్న ప్రజలు

యాచారం, 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్





రంగారెడ్డి జిల్లా, నందివనపర్తి గ్రామ ఆరాధ్య దైవం శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం గ్రామ ప్రజలందరి భాగస్వామ్యంతో భారీ శ్రమదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయాన్ని పరిశుభ్రంగా ఉంచి, ఈ ఆషాడ మాసం 09:08:2026 ఆదివారం రోజున మహంకాళి అమ్మవారి బోనాల పండుగ జరుపుటకు ముందుగానే భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టారు.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

1. పరిశుభ్రత: ఆలయ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్, పిచ్చి మొక్కలను తొలగించి చుట్టూ ఉన్న సుమారు 300 గజాల స్థలాన్ని శు భ్రపరిచారు. 2. హరిత నందివనపర్తి: ఆలయ ఆవరణలో నీడనిచ్చే చెట్లు, పూల మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 3. భక్తి వాతావరణం: శ్రమదానం అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ శాంతి, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు.

పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమానికి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ "దేవాలయాలను మనమే కాపాడుకోవాలి. ఇలాంటి శ్రమదానాలు యువతకు స్ఫూర్తినిస్తాయి. వి హెచ్ పి ఎస్ తరపున ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం" అని అన్నారు.పంచాయతీ ప్రతినిధులు: ఉప సర్పంచ్ జెనిగే శ్రీశైలం ఆధ్వర్యంలో వార్డు సభ్యులు బాబర్, యంజలా విజేత చంద్రకాంత్, నిట్టి బీరప్ప, చెట్టిమాళ్ళ భాగ్యమ్మ శాంతయ్య, కొండాపురం సుష్మ శ్రీశైలం, కొండాపురం సంధ్యా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు: నర్రే శ్రీశైలం, తెలగామల్ల రవీందర్, కొండాపురం భాస్కర్, జాపాలా శ్రీనాథ్, కొండాపురం రాములు, గుణమోని యాదయ్యయువ నాయకత్వం: మూలి రమేష్, సభావత్ హరిశ్వర్, పెరుమాళ్ళ విక్రమ్, చెట్టిమాళ్ళ శ్రీకాంత్, గడ్డం దయాకర్, కొండాపురం పాండు, శివకుమార్, నారోజు శ్రీనివాస్, మల్లేష్, రమేష్, శ్రీకాంత్, రాజు, రాంబాబు, పానుగంటి నరేందర్, వీరితో పాటు గ్రామ మహిళలు, యువకులు, విద్యార్థులు దాదాపు 150 మంది స్వచ్ఛందంగా పాల్గొని మూడు గంటల పాటు శ్రమించారు.తీసుకున్న తీర్మానాలు: 1. ప్రతి నెల మొదటి ఆదివారం ఆలయంలో శ్రమదానం కొనసాగించాలని నిర్ణయం. 2. ఆలయానికి సోలార్ లైట్లు, తాగునీటి వసతి ఏర్పాటు కోసం విరాళాల సేకరణ కమిటీ ఏర్పాటు. 3. ఆషాఢ బోనాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని ప్రతిపాదన. ఉప సర్పంచ్ జెనిగే శ్రీశైలం మాట్లాడుతూ "ప్రజల చైతన్యంతోనే గ్రామం అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వ నిధులతో పాటు ప్రజా సహకారం కూడా అవసరం" అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ, సహకరించిన దాతలకు ఆలయ కమిటీ గ్రామ పెద్దల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సమాజిక సేవతోనే సంఘం బలోపేతం

## - ఎమ్మెల్యే గంగుల కమలాకర్ - ఘనంగా గ్రేటర్ విద్యానగర్

## - మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

గ్రేటర్ విద్యానగర్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు కరీంనగర్ లోని ఓ వేడుక మందిరం. లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ అధ్యక్షులు ఉప్పు తిరుపతి పటేల్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ పటేల్ తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఆయన ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం సర్వతోముఖాభివృద్ధికి, బలోపేతం కోసం నూతన కమిటీ సభ్యులు ఐక్యమత్యంతో అంకితభావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పుట్ట పురుషోత్తం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ఆకుల నర్సయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.



# స్నేహానికి నిలువెత్తు నిదర్శనం!

## - స్నేహితురాలి వైద్యానికి యాభై ఐదు వేల ఆర్థిక సాయం

సుల్తానాబాద్ ఆగస్టు-02 నేషనలిస్ట్ వాయిస్

స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మానవత్వాన్ని చాటిన జిల్లా విద్యా శిక్షణా సంస్థ మిత్ర బృందం స్నేహితుల దినోత్సవం సందర్భంగా నిజమైన స్నేహానికి అర్థం చెప్పే విధంగా డీ ఐ ఈ టి మిత్ర బృందం ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. ఇల్లందు గ్రామానికి చెందిన తోటి స్నేహితురాలు దుర్గాదేవి తీవ్ర లివర్ సంబంధిత ఆరోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మిత్రులు వెంటనే స్పందించారు.ఆమె వైద్య చికిత్సకు చేయూత నందించాలనే సంకల్పంతో మిత్ర బృందం సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి మొత్తం ఒక లక్ష యాభై ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని దుర్గాదేవికి అందజేశారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, స్నేహం అంటే కేవలం ఆనందాలను పంచుకోవడం మాత్రమే కాకుండా, కష్టకాలంలో అండగా నిలబడటమే నిజమైన స్నేహమని పేర్కొన్నారు. స్నేహితుల దినోత్సవం రోజున అందించిన ఈ సహాయం దుర్గాదేవి చికిత్సకు కొంత ఊరటనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆర్థిక సహాయం అందుకున్న దుర్గాదేవి, తనకు అండగా నిలిచిన మిత్ర బృందంలోని ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం స్నేహబంధానికి ప్రతీకగా నిలవడంతో పాటు, సమాజంలో మానవత్వం ఇంకా సజీవంగానే ఉందనే విషయాన్ని మరోసారి చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సాగర్, మనోహర్, అశోక్ వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు..



# 24వ డివిజన్‌లో రూ.50 లక్షల UIDF నిధులతో సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని 24వ డివిజన్‌లోని గుండు హనుమాన్ టెంపుల్ సమీపంలో రూ.50 లక్షల ఖ×ణఖీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు గౌరవ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ , నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. నగర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు , స్థానిక కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి , జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# " ఉత్తమ ఉపాధ్యాయురాలు శ్రీమతి సువార్తమ్మకు ఘన పదవీ విరమణ సన్మానం "

నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అరుంధతి భవన్లో నేడు బి.టి.ఎఫ్. ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పదవీ విరమణ చేసిన ఎస్.జి.టీ. ఉపాధ్యాయురాలు శ్రీమతి సువార్తమ్మ కి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఎఫ్. వనపర్తి జిల్లా కమిటీ మరియు ఎం.ఈ.ఎఫ్. మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని ఆమెను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ ఎ.ఐ.ఎం.ఈ.ఎఫ్. ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాట్లాడుతూ, శ్రీమతి సువార్తమ్మ ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థుల అభ్యున్నతికి, సమాజ సేవకు విశేష కృషి చేశారని కొనియాడారు. ఆమె అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేయడం గర్వకారణమన్నారు. అలాగే, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన ఎం.ఆర్.పి.ఎస్. ఉద్యమంలో ఆమె చురుకుగా పాల్గొని సామాజిక న్యాయం కోసం విశేష సేవలందించారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి యాదయ్య (రాష్ట్ర అదనపు కార్యదర్శి), బొరెల్లి వెంకటయ్య, కావలి కృష్ణయ్య, తగవుల ప్రభాకర్ తదితర నాయకులు, ఉపాధ్యాయులు, ఎం.ఈ.ఎఫ్. నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన గాయం సురేందర్ రెడ్డి

## ఆర్థిక సాయం అందజేసిన గాయం సురేందర్ రెడ్డి

**పెన్‌పహాడ్, ఆగస్టు 02 నేషనలిస్ట్ వాయిస్ :**



మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో ఆదివారం ఇటీవల అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందిన గ్రామానికి చెందిన యడ్ల సత్యం కుటుంబ సభ్యులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాయం సురేందర్ రెడ్డి పరామర్శించారు.మృతుడి నివాసానికి చేరుకున్న గాయం సురేందర్ రెడ్డి, సత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం, తీవ్ర శోకసముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మానసిక ధైర్యాన్ని చెప్పారు. నిరుపేద కుటుంబానికి ఆసరాగా నిలిచేందుకు తన వంతు బాధ్యతగా తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాల్లో ఇటువంటి ఆపదలు రావడం అత్యంత బాధాకరమన్నారు.సత్యం కుటుంబానికి భవిష్యత్తులోనూ ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో స్పందించి, తక్షణ సహాయం అందించిన సురేందర్ రెడ్డి సేవా గుణాన్ని, మానవత్వాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో గాయం సురేందర్ రెడ్డి వెంట స్థానిక నాయకులు, ముఖ్య కార్యకర్తలు తాడూరి లింగయ్య, కుంభం శీను, చెవుగానీ అంజయ్య, పందిరి సైదిరెడ్డి, శ్రీను గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో ఆగస్టు 22 పెద్దమ్మ బోనాలు

## - ఆగస్టు 23న గ్రామ దేవతల బోనాలు

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగష్ట్ 02**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో ఆగస్టు 22 శనివారం శ్రీ పెద్దమ్మ తల్లికి 23 ఆదివారం ఆయా వార్డులలో ఉన్న గ్రామదేవతలకు బోనాలు సమర్పించాలని పట్టణంలోని ముదిరాజ్ పెద్దలు నిర్ణయం తీసు కున్నారు.ఆదివారం కిసాన్ నగర్ లోని పెద్దమ్మ దేవాలయంలో ముదిరాజ్ బోనాల ఉత్సవ కమిటీ సమావేశం నాయకులు పెంట నరసింహ,ఇట్ట బోయిన గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి బోనాలు ఆయా వార్డుల నుండి డప్పు చప్పులతో ప్రదర్శన నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు సాధు విజయకుమార్,కుక్క దూవ్వ సోమయ్య, కొలుపుల వివేకానంద, తుపాకుల శ్రీను,జంగిటి రవి,గుర్రాల శివనాగేందర్, ఉడుత భాస్కర్,తుమ్మల నాగేష్,ఎనబోయిన జహంగీర్,కనక బాలరాజు, బండి జంగయ్య,వెంట్రుక భాస్కర్ పాల్గొన్నారు.



# కన్నుల పండువగా పోచమ్మ తల్లి బోనాల వేడుకలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరంలో ఆదివారం పోచమ్మ తల్లి, మైసమ్మ తల్లి బోనాల వేడుకలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. నగరంలోని శ్రీపురం కాలనీ, చింతకుంట, కిసాన్ నగర్, కట్ట రాంపూర్ ప్రాంతాలలో భక్తులు అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు.ఈ వేడుకలకు కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్, ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా వారు స్వయంగా అమ్మవారి బోనం ఎత్తుకొని ఆలయం వరకు చేరుకుని, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ.. అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, కాలం కలిసివచ్చి సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు కళకళలాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర బారాస అధ్యక్షులు చల్ల హరి శంకర్, 40 వ డివిజన్ కార్పొరేటర్ నలువాల పుష్పలత రవీందర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, డివిజన్లకు చెందిన నాయకులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అనారోగ్యంతో ఉన్న కార్యకర్తకు అండగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

## వైద్య ఖర్చులకు రూ.20 వేల ఆర్థిక సహాయం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఆగస్టు 2**





అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్తకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అండగా నిలిచి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నల్లగొండ జిల్లా చండూరు మండలం బోడంగిపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు,7వ వార్డు సభ్యుడు రేవల్లి నరేష్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం నిమ్స్ ఆస్పత్రికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నరేష్‌ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన ప్రభాకర్ రెడ్డి,నరేష్‌కు అత్యుత్తమ వైద్యం అందించాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ధైర్యంగా ఉండాలని,పార్టీ తరఫున తాను అండగా ఉంటానని నరేష్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వైద్య ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా రూ.20 వేల ఆర్థిక సాయం అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా బోడంగిపర్తి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి సత్తయ్య, 2వ వార్డు సభ్యుడు వట్టికోటి శ్రీనివాస్, వర్కాల శ్రవణ్, ఎండి సత్తార్,రేవల్లి శ్రీను,రేవల్లి మహేష్,వర్కాల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మం ,సాధువులను కించపరిచే చర్యలను ఖండిస్తూ బజరంగ్దళ్ నిరసన

**నేషనలిస్ట్ వాయిస్ / చిన్న శంకరంపేట ఆగస్టు 2**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ కేంద్రంలో స్థానిక స్వామి వివేకానంద సర్కిల్ వద్ద విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించరూ. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ భువనగిరి నాగరాజు మరియు జిల్లా కార్యదర్శి నీల శ్యామ్ శంకరంపేట్ మండల సంయోజక్ పడిగాజి సామ్రాట్ మాట్లాడుతూ మీకు రాజకీయ పోరాటాలు ఉంటే రాజకీయ విధానాలపై చేయండి... అంతేకానీ మా ధర్మాన్ని, సాధువులను వీధి నాటకాల పరిహాస పాత్రలుగా మార్చకండి. హిందూ సంస్కృతిని, సాధువులను కించపరిచే ఏ శక్తిని కూడా ఈ సమాజం ఉపేక్షించదు. ధర్మాన్ని అవమానించిన వారీ తుదివరకు బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందేనని స్పష్టం చేస్తున్నాను! ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నీల శ్యామ్ బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ భువనగిరి నాగరాజు,జిల్లా సురక్ష ప్రముక్ గాయంతి మహేష్, శంకరంపేట్ మండల సంయోజక్ పడిగాజి సామ్రాట్, చేగుంట ప్రకండ సంయోజక్ సతీష్, అవుసుల సంతోష్ , వెలది సంతోష్, భూపాల్, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గడ్డంపల్లి గ్రామంలో పచ్చదనంపరిశుభ్రత

## - గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్

**నాగర్ కర్నూల్, ఆగస్టు 2 నేషనలిస్ట్ వాయిస్**

తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో పచ్చదనంపరిశుభ్రత కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరులో కలుసుకుందాం“ కార్యక్రమంలో భాగంగా గడ్డంపల్లి గ్రామంలో పచ్చదనంపరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పరిసరాలను పరిశుభ్రపరచడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాం. పరిశుభ్రమైన, పచ్చని గ్రామ నిర్మాణంలో ప్రతి గ్రామస్థుడు భాగస్వామి కావాలని, తమ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుతూ మొక్కలను నాటి సంరక్షించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో సహకరించాలని కోరుతున్నాము.



# బాధిత కుటుంబానికి ‘అమ్మ చారిటబుల్ ట్రస్ట్’ అండ.. నిత్యావసరాల పంపిణీ

**జనగామ జిల్లా, ఆగస్టు 2(నేషనలిస్ట్ వాయిస్ ):**

పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఎడవెల్లి ఉప్పలయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని ‘అమ్మ చారిటబుల్ ట్రస్ట్’ సభ్యులు పరామర్శించి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు, కూరగాయలను అందజేసి తమ వంతు సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలిచి ధైర్యం చెప్పడం, వారికి చేయూతనివ్వడం నిజమైన మానవ సేవ అని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ అవసరమైన సమయంలో బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన చుంచు శ్రీలత టీచర్‌కు ట్రస్ట్ తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధి పెండ్లి భాస్కర్ రెడ్డి, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# డిజైర్ సొసైటీ అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

## - భావితరాలకు స్ఫూర్తిదాయకం బాదిని చెన్నయ్య పోరాటం

## - పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తపించిన మహనీయుడు

## - సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య

**బొల్లారం / నేషనలిస్ట్ వాయిస్ :**





బావి తరాలకు ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ చైర్మన్ భాదిని చెన్నయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య అభిప్రాయపడ్డారు. ఆది వారం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దివంగత భాదిని చెన్నయ్య 5వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన అభిమానులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బొల్లారం డివిజన్ పరిధిలోని ‘డిజైర్ సొసైటీ‘ అనాథ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని సిఐటియు (రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కే. రాజయ్య మాట్లాడుతూ.. బాదిని చెన్నయ్య ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చి, తన కృషి పట్టుదలతో అంచలంచెలుగా ఎదిగి ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్‌గా ప్రజలకు విశేష సేవలందించారని కొనియాడారు. సీపీఐ(ఎం) పార్టీలో వివిధ స్థాయిల్లో పనిచేస్తూ, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడని ఆయన స్మరించుకున్నారు. పేదరికం ఎంతలా వెంటాడిన దృఢ సంకల్పంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా జడ్పీ చైర్మన్‌గా ఎదిగారన్నారు. వ్యవసాయ కూలీగా.. పోరాట యోధుడిగా.. రాజకీయ నేతగా.. ప్రజాప్రతినిధిగా.. పేదోడి కంచంలో మెతుకులా.. ఉన్నోడి అహంకారానికి ధిక్కార స్వరంలా.. ప్రజాసమస్యలపై పోరాడి నిలిచిన మార్గదర్శకుడు బాదిని చెన్నయ్య అని గుర్తు చేసుకున్నారు. నోముల గ్రామంలోని నాటి అసమానతలను ఎవ్వరికీ నొప్పి కలిగించకుండా తన రాజకీయ చతురతతో పరిష్కరించిన తీరు అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా భాదిని చెన్నయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాదిని శ్రీను, సత్యం, రాజ్‌కుమార్, శ్రీనివాస్, కృష్ణ గౌడ్, ప్రదీప్ రెడ్డి, అనిల్ తో పాటు డిజైర్ సొసైటీ నిర్వాహకులు, సిబ్బంది, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ నగర్, శ్రీపురం కాలనీ, చింతకుంట, హనుమాన్ నగర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరంలోని కిసాన్ నగర్, శ్రీపురం కాలనీ, చింతకుంట, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా దేవాలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా బోనమెత్తి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు,ఏపీపీ చంద్ర, సోమిడి వేణు, గాదె రూప, విప్పల సాయి జ్యోతి, గాజ రమ శివరాం, బారి అపర్ణ జితేందర్, ప్రజాప్రతినిధులు, దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లా అవోప ఆధ్వర్యం లో ఫ్రెండ్షిప్ డే వేడుకలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వైశ్య భవనం లో కరీంనగర్ జిల్లా ఆర్య వైశ్య ఆఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం ఆధ్వర్యంలో ఆదివారం కార్యవర్గ సభ్యులు ఫ్రెండిప్ డే సందర్భంగా కేక్ కట్ చేశారు . అనంతరం ఫ్రెండిస్ బాండ్ లను కట్టుకొని స్వీట్ తినిపించుకొన్నారు. ముఖ్య అతిధి గా అవోప రాష్ట్ర సలహాదారుడు గంజి స్వరాజ్ బాబు , రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ నారాయణ హాజరైనారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నలుమచు సుదర్శన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత ఈశ్వర్ ప్రసాద్, కోశాధికారి కట్కూరి సుధాకర్, ఉపాధ్యక్షులు కొత్త ప్రకాశ్, తొడుపునూరి దశరథం, వి రవీందర్, శ్రీనివాస్ గాంధీ, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట నియోజకవర్గ వార్డు సభ్యుల ఫోరం ఇంచార్జీగా చిత్రం సురేందర్ ఎన్నిక!

**పెన్ పహాడ్, ఆగస్టు 2 నేషనలిస్ట్ వాయిస్ :**

సూర్యాపేట నియోజకవర్గ వార్డు సభ్యుల ఫోరం ఇన్చార్జిగా చిత్రం సురేంద్ర కుమారుని వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగేబెల్లి జ్యోతి ఆదేశాల మేరకు సూర్యాపేట నియోజకవర్గ వార్డు సభ్యుల ఫోరం నూతన ఇంచార్జీగా చిత్రం సురేందర్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పెన్ పహాడ్ మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా ఫోరం ఇంచార్జ్ షేక్ నజీర్ పాషా ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి వార్డు సభ్యుల సమావేశంలో ఈ నియామకాన్ని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా నూతన ఇంచార్జ్ చిత్రం సురేందర్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షురాలికి, జిల్లా ఇంచార్జ్ నజీర్ పాషా,సూర్యాపేట నియోజకవర్గ వార్డు సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ వికాసంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు,సంక్షేమానికి తాను అహర్నిశలు శ్రమిస్తానని భరోసా ఇచ్చారు. ఇదే వేదికగా వార్డు సభ్యుల ఆత్మగౌరవాన్ని, హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు. వార్డు సభ్యులందరికీ సకాలంలో గౌరవ వేతనాన్ని మంజూరు చేయాలని, ప్రజాప్రతినిధులుగా రక్షణ కల్పించేలా ప్రభుత్వ ఖర్చుతో కార్పొరేట్ ఆరోగ్య బీమా (హెల్త్ కార్డ్స్) సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏదైనా కారణం చేత వార్డు సభ్యులు అకాల మరణం చెందితే వారి కుటుంబానికి భీమా (ఇన్సూరెన్స్) సొమ్ము అందించి ఆదుకోవాలని, ప్రభుత్వ ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఆయా వార్డుల పరిధిలో జరిగే ఏ



ప్రభుత్వ కార్యక్రమాల్లోనైనా స్థానిక వార్డు సభ్యులకే ప్రథమ ప్రాధాన్యత,సముచిత గౌరవం ఇవ్వాలని స్పష్టం చేశారు. చిత్రం సురేందర్ కుమార్ నియామకం పట్ల వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం ముఖ్య నాయకులు, వార్డు సభ్యులు రాచూరి సీతారాములు, సూరపల్లి సైదులు, కొండేటి ఉపేందర్, జక్కి వెంకన్న, ధరావత్ నగేష్, గంగరపు నాగరాజు, ఆరూరి యలమంచి, నగేష్, నాగు తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# నిజాయితీతో చేసిన సేవలను సమాజం ఎప్పటికీ గౌరవం ఇస్తుంది - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నేనావత్ కబీర్దాసు పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచాయతీరాజ్ శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా సేవలు అందించి నేడు పదవీ విరమణ పొందిన నేనావత్ కబీర్దాసు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కబీర్దాసు ని, వారి సతీమణిని శాలువాతో ఘనంగా సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికీ పదవీ విరమణ అనేది సహజమే అన్నారు. ఉద్యోగ జీవితంలో ప్రజల మన్ననలు పొందడం, నిజాయితీగా విధులు నిర్వహించడం, పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవ అనుభవాన్ని, పరిజ్ఞానాన్ని, సామాజిక బాధ్యతను ప్రజల సంక్షేమం కోసం వినియోగించాలని సూచించారు. ఉద్యోగ విరమణతో సేవలు ముగిసిపోవని, కొత్త జీవితానికి అది ఒక ప్రారంభమని, మిగిలిన శేష జీవితాన్ని ప్రజాసేవకు, సమాజాభివృద్ధికి అంకితం చేయాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు నాయకులు, కార్యకర్తలు ఉద్యోగస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు




# మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాజీ ఎంపీ నామ సుడిగాలి పర్యటన

**పరామర్శలు, ఆశీర్వాదాలు, పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 2**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారి బుగ్గవీటి శ్రీధర్ తండ్రి, ప్రముఖ వైద్యులు డా. బుగ్గవీటి సమత మామయ్య, రిటైర్డ్ ఇంజనీర్ బుగ్గవీటి కోటేశ్వరరావు ఇటీవల పరమపదించిన నేపథ్యంలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం నగరంలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నామ, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు వియ్యంకుడు, తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డా. వాసిరెడ్డి రామనాథం, డా. గౌతమ్, కుటుంబ సభ్యులు, నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్‌రావు, వాకదాని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అటుపై చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ వేముల నర్సయ్య అనారోగ్యంతో ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని, ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో కలిసి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. నర్సయ్య ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న నామ, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తదుపరి బీఆర్ఎస్ జిల్లా నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఇటీవల అనారోగ్యం నుంచి కోలుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజా, సామాజిక కార్యక్రమాల్లో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం వైరా మున్సిపాలిటీ 5వ వార్డుకు చెందిన కొణతాలపల్లి సుబ్బారావు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆపై మధిర పట్టణంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహదేవపురం సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు మనవడు పంచకట్టు వేడుకలో మాజీ







# ఎల్లమ్మబండలోని మహంకాళి అమ్మవారి బోనాల జాతర

**నేషనలిస్ట్ వాయిస్ ఆల్విన్ కాలనీ.**

బోనాల పండుగ శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని కమలమ్మ కాలనీ లో పాండు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల , ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పలు కాలనీకి సంబంధించిన భక్తజనులు హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులందరికీ అమ్మవారి యొక్క కృపా కటాక్షాలు అందరికీ కలగాలని సుఖసంతోషాలతోటి, పాడిపంటలతోటి విరజిల్లుతూ అందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగభూషణం, చంద్రమ్మ నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ యాదగిరి. నాగరాజు, ఖలీమ్, మహేష్, భారత్ గౌడ్, షాకిర్ తదితరులు పాల్గొన్నారు.







# పిఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా నల్ల శ్రీనివాసులు, సంధ్యాల వినోద్ కుమార్

**పెన్ పహాడ్, ఆగస్టు 2 నేషనలిస్ట్ వాయిస్ :**

పీఆర్‌టీయూ పెన్‌పహాడ్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య సమావేశంలో ఈ నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులచే జిల్లా నాయకత్వం ఘనంగా ప్రమాణ స్వీకారం చేయించింది. ఈ నూతన కమిటీ అధ్యక్షులుగా నల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా సంధ్యాల వినోద్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎడవెల్లి శ్రీధర్ రెడ్డి, మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా మొగిలి సావిత్రి, ఉపాధ్యక్షులుగా బైరెడ్డి భద్రారెడ్డి, బాల్తూ లక్ష్మీనారాయణ, మహిళా ఉపాధ్యక్షులుగా మేరి సునిత, మేడారపు శైలజ, కార్యదర్శులుగా సురభి బిక్షం, పానుగోతు యాదగిరి, మహిళా కార్యదర్శులుగా రామసాని వనజ, ముత్తినేని స్నేహలత ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మండలంలోని ఉపాధ్యాయులందరినీ సమన్వయం చేసుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన అధ్యక్షుడు నల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో పెన్‌పహాడ్ మండల బాధ్యతలు అప్పగించిన పీఆర్‌టీయూ జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం సంఘ నియమ నిబంధనల ప్రకారం బాధ్యతాయుతంగా పనిచేస్తానని, అందరినీ కలుపుకొని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పీఆర్‌టీయూ ముఖ్య నాయకులు,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు కందుకూరి శివశంకర్,రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ నెమ్మని వెంకటేశ్వర్లు, మామిడి వెంకటయ్య,ఎండి జమాల్ షరీఫ్,కొనుగంటి గవాస్కరు,ఎరగాని లింగయ్య, తన్నీరు ప్రమీల, జిల్లా అసోసియేట్







అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ కోదండరామచంద్రస్వామి దేవాలయంలో ఆషాఢ మాస గోరింటకు సందడి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఆగస్టు 2.**

ఈ ఆషాఢ మాసంలో మహిళలు బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి దేవాలయంలో మహిళా భక్తులు గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలతో ఊరంతా గోరింట సందడి నెలకొంటుంది. మహిళల జీవితాలతో ముడిపడి ఉన్న గోరింటాకుకు ఎన్నో ప్రత్యేకతలున్నాయని,అతివల చేతుల అందాన్ని మరింత పెంచడంతో పాటు ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టడంలో గోరింటాకు ముందుంటుందని భక్తులు తెలిపారు. అందుకే మహిళలందరూ ఆషాఢ మాసంపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. కులమతాలకతీతంగా అన్ని వేడుకల్లో మగువల ముంజేతులను ముద్దాడే గోరింటాకును ప్రకృతి ఇచ్చిన గొప్ప వరంగా భావిస్తారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో గోరింట చెట్లు కొత్త చిగుళ్లు తొడుక్కుని కళకళలాడుతుంటాయి. ఇటీవల ఆషాఢమాసం ప్రారంభమైన నేపథ్యంలో, ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం ప్రతీ ఇంటా గోరింట సందడి నెలకొంది. జ్యేష్ఠ మాసంలో కురవడం మొదలైన వర్షాలు ఆషాఢం నాటికి ఊపందుకుంటాయి. అలా తరచూ వర్షంలో తడవాల్సి రావడం, పొలం పనులు చేసుకోవడం,ఏర్లు దాటాల్సి రావడంతో కాళ్లు,చేతులు నీటిలో నానుతుంటాయి. ఈ సమయంలో చర్మవ్యాధులు రావడం, గోళ్లు దెబ్బతినడం సహజం. గోరింటాకు ఈ సమస్యలను అడ్డుకుంటుంది. ఈ మార్పు వల్ల శరీరంలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. గోరింటాకుకు ఒంట్లోని వేడిని తగ్గించే గుణం ఉంది. అన్ని రకాలుగా గోరింటాకు ఎంతో మేలు చేస్తుంది.





# ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు

## - మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత

**సుల్తానాబాద్ ఆగస్టు-02 నేషనలిస్ట్ వాయిస్**



సుల్తానాబాద్ పట్టణం లోని మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన గోరింటాకు వేడుకలు ఆనందోత్సాహాల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ చీరలు, ఆభరణాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పరస్పరం గోరింటాకు పెట్టించుకుంటూ, ఆషాఢ మాస విశిష్టతను చాటిచెప్పే సంప్రదాయాలను పాటిస్తూ వేడుకను ఉత్సాహభరితంగా నిర్వహించారు. వేడుకలో మహిళలు జానపద గీతాలు ఆలపిస్తూ, సాంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. పండుగ వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి పాల్గొనడంతో కార్యక్రమం మరింత ఆహ్లాదకరంగా మారింది. పెద్దల ఆశీస్సులు తీసుకుంటూ, భారతీయ సనాతన సంస్కృతి, ఆచార వ్యవహారాలను భావితరాలకు చేరవేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా పలువురు ప్రస్తావించారు. గోరింటాకు వేడుక మహిళల ఐక్యతకు, కుటుంబ బంధాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు సమాజంలో సాంప్రదాయ విలువలను పరిరక్షించడంతో పాటు పరస్పర అనుబంధాలను మరింత బలోపేతం చేస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# వ్యవసాయం-పశు పోషణపై ఎమ్మెల్యే కు ప్రత్యేక శ్రద్ధ

ఆదివారం తన వ్యవసాయ పొలంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఓవైపు ఎమ్మెల్యేగా సమర్థవంతమైన పాలన చేస్తూ

ప్రజా సమస్యలను పరిష్కరిస్తూనే

బిలిమరోవైపు వ్యవసాయంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు వనపర్తి

శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం తన వ్యవసాయ పొలానికి వెళ్లారు. అక్కడ చేపడుతున్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించారు ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా ఆయిల్ పామ్ సాగు ఏర్పాటు చేయనున్న పొలాన్ని పరిశీలించి, భూసార పరిస్థితులు, సాగుకు అనుకూలత, చేపట్టాల్సిన ఏర్పాట్లపై సిబ్బందితో చర్చించారు అనంతరం ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న ఆవుల వద్దకు వెళ్లి స్వయంగా అరటిపండ్లు తినిపించారు.వాటి ఆరోగ్య పరిస్థితి, పోషకాహారం, సంరక్షణ విధానాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పశువుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సమయానికి మేత, పోషకాహారం, తాగునీరు, వైద్య పరీక్షలు అందేలా చూడాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రంలో ప్రతి పనిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, పశువుల సంరక్షణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు



# బాలికపై లైంగిక దాడి ఆరోపణ పోక్సో కేసు నమోదు

ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు..

దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**శంకరపట్నం, ఆగస్టు 2 నేషనలిస్ట్ వాయిస్ ):**



శంకరపట్నం మండలంలో బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదు స్థానికంగా కలకలం రేపింది. బాధిత బాలిక అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేశవపట్నం పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేశవపట్నం ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలానికి చెందిన బీ. కనకయ్య శనివారం ఓ బాలికను తన ఇంటికి పిలిచి ప్రలోభపెట్టి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక అమ్మమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ప్రాథమిక విచారణ అనంతరం నిందితుడిపై పోక్సో (పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించే చట్టం) కింద కేసు నమోదు చేశారు. బాధిత బాలికకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఘటనకు సంబంధించి బాధితురాలు, కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను నమోదు చేయడంతో పాటు ఇతర ఆధారాలను సేకరిస్తున్నట్లు తెలిసింది. నిందితుడి పాత్రపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడయ్యే అవకాశం ఉందని ఎస్ఐ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా విచారణ కొనసాగుతోందన్నారు. ఈ సంఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# మలిదశ తెలంగాణ ఉద్యమ కారిణిగా నియామక పత్రం అందుకున్న పూనెం సీత

- అభినందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 02, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న బూర్గంపాడు మండలం, ముసలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు సింగారం గ్రామానికి చెందిన పూనెం సీత ఇటీవల మలిదశ తెలంగాణ ఉద్యమ కారురాలిగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూనెం సీతకు పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన గుర్తింపు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలందించాలని, ప్రజలకు మరింత చేరువై సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.పూనెం సీత మాట్లాడుతూ, తనకు అందించిన ఈ గుర్తింపు ఉద్యమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల కోసం మరింత బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు. తనకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగినేని వరలక్ష్మి, కొమరం సరస్వతి, బత్తుల సుజాత తదితరులు పాల్గొని పూనెం సీతకు శుభాకాంక్షలు తెలిపారు.



# జన్మదినాన్ని సేవా దినోత్సవంగా మార్చిన అల్లం బాల కిషోర్ రెడ్డి దంపతులు

**వరంగల్ జిల్లా, ఆగస్టు02,నేషనలిస్ట్ వాయిస్**

గీసుగొండ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ సమీపంలో ౨జూాఫీ ాాదీ= గీసుగొండ ఆధ్వర్యంలో ప్రజల అభిమాన నాయకుడు అల్లం బాల కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు, శ్రీమతి అల్లం స్వప్న శ్రీ అల్లం బాల కిషోర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గీసుగొండ సర్పంచ్, జిల్లా నాయకులు వీరగోని రాజ్‌కుమార్, జిల్లా నాయకులు అల్లం మర్రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద మహిళలకు ఉచిత చీరల పంపిణీతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వీరగోని రాజ్‌కుమార్ మాట్లాడుతూ, అల్లం స్వప్నబాల కిషోర్ రెడ్డి దంపతులు సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా సహాయం అందిస్తూ, కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు చేయూతనిస్తూ వారి జీవితాల్లో భరోసా నింపుతున్నారని తెలిపారు. విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ముఖ్యంగా ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ప్రతి సంవత్సరం ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అలాగే దేవాలయాల నిర్మాణం, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ, పేద ప్రజల సంక్షేమం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు త్వరలో మూడు వినూత్న సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు తమ స్వంత నిధులతో గృహాలు నిర్మించి అందించే "గృహ సహాయం" పథకం, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రతిభను చాటుకునేలా ప్రోత్సహించే "యువ ప్రోత్సాహం"




కార్యక్రమం, నిరుపేద వృద్ధ దంపతులకు ప్రతి నెల నిత్యావసర సరుకులు అందిస్తూ వారి ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే సేవా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మూడు కార్యక్రమాల ద్వారా సమాజంలోని బలహీన వర్గాలకు మరింత అండగా నిలవాలనే సంకల్పంతో అల్లం స్వప్నబాల కిషోర్ రెడ్డి దంపతులు ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవాభావంతో సమాజానికి అండగా నిలుస్తున్న అల్లం స్వప్నబాల కిషోర్ రెడ్డి దంపతులకు పలువురు జన్మదిన, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లం బాల కిషోర్ రెడ్డి యువ సైన్యం

# ఈనెల 6 న సీపీఎం కామ్రేడ్ రాసాల వెంకటేష్ ప్రధమ వర్ధంతి సందర్భంగా బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్ట్ 02.**

యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఎం సీనియర్ నాయకులు,రైతు సంఘం మాజీ డివిజన్ కార్యదర్శి, బస్వాపురం గ్రామ మాజీ సర్పంచ్ ప్రజా పోరాటాల సారథి అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈనెల 6వ తేదీ బస్వాపురం గ్రామంలో నిర్వహిస్తున్న స్థూపావిష్కరణ,భారీ బహిరంగ సభలో గ్రామ ప్రజలు మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.ఆదివారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ రాసాల వెంకటేష్ స్తూప నిర్మాణాన్ని సీపీఎం గ్రామ నాయకత్వం,కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలన చేసిన అనంతరం నర్సింహ మాట్లాడుతూ కామ్రేడ్ రాసాల వెంకటేష్ ఎస్ఎఫ్ఐ సంఘంలో సభ్యునిగా చేరి విద్యార్థి సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొని గ్రామంలో సీపీఎం పార్టీని నిర్మాణం చేయడంలో కీలకపాత్ర పోషించాడని తెలిపారు.ఎర్రజెండా నాయకత్వంలో గ్రామంలో, మండలంలోని భూమి లేని పేదలకు ప్రభుత్వ భూములు పంచాలని, ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్వహించిన పోరాటాల్లో ముందుండి పని చేశారని తెలిపారు. బస్వాపురం ప్రాజెక్టు ప్రతిపాదన వచ్చిన నాటి నుండి ప్రాజెక్టు ప్రజలకు అవసరమనే ఉద్దేశంతో నిర్మాణం జరగాలని సూచనతోపాటు ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు,నిర్వాసితులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని అనేక సమరశీల పోరాటాలు నిర్వహించి రైతులకు,నిర్వాసితులకు అండగా నిలిచారని అన్నారు.ప్రజలందరి మద్దతుతో గ్రామ సర్పంచిగా తన భార్యను గెలిపించి గ్రామంలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు, వీధిలైట్లు,మురికి కాలువలు తోపాటు ప్రతి సమస్యపై ప్రజలను సమీకరించి గ్రామాన్ని అన్ని విధాలుగా సమగ్ర అభివృద్ధిని నిర్వహించి ఉత్తమ గ్రామ పంచాయతీగా మండలంలో బస్వాపురం గ్రామాన్ని తీర్చిదిద్దారని తెలిపారు. కామ్రేడ్ రాసాల వెంకటేష్ అనారోగ్యంతో గత సంవత్సరం ఆగస్టు 6వ తేదీన అమరుడయ్యాడని తెలిపారు.వారు నమ్మిన సిద్ధాంతాన్ని, దోపిడి రహిత సమాజాన్ని,ఎర్రజెండా రాజ్యాన్ని నిర్మించడానికి గ్రామంలో సీపీఎం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆ వెలుగులో అమరజీవి కామ్రేడ్ వెంకటేష్ ప్రథమ వర్ధంతి



సందర్భంగా నిర్వహిస్తున్న స్థూప ఆవిష్కరణకు,బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి.జహంగీర్ పాల్గొంటున్నారని, అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులచే నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీధి నాటకోత్సవాలు పల్లె సుద్దులు కూడా ప్రదర్శిస్తున్నారని ఈ బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , మండల కమిటీ సభ్యులు మద్యపురం బాలనర్సింహ, మండల పరిషత్ మాజీ కో- ఆప్షన్ సభ్యులు యండి. బాబు,శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్,సహాయ కార్యదర్శి రాసాల దేవేందర్, కుటుంబ సభ్యులు రాసాల శ్రీశైలం,రాసాల శ్రీకాంత్, సీపీఎం మాజీ శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య,ఉడుత వెంకటేష్,రాసారు శేఖర్,రాసాల బాలమల్లయ్య,బొజ్జ చిన్న వెంకటేష్,సాయులు తదితరులు పాల్గొన్నారు. ఇట్లు మచ్చ భాస్కర్ సీపీఎం శాఖ కార్యదర్శి బస్వాపురం

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం

- ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చెయ్యాలని ఆదివాసి జేఏసీ పిలుపు...

- ఆదివాసి సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలి...

- జేఏసీ అధ్యక్షులు కల్లూరి నరసింహారావు...

**(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 02, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: మండల కేంద్రంలోని ఆదివాసి భవన్ వేదికగా అశ్వాపురం ఆదివాసి జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగిన ఈ నేపథ్యంలో రానున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం ఆగస్టు 9నాడు ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసులు పండుగలా జరుపుకోవడం ఆనవాయితీ అశ్వాపురం మండల కేంద్రంలో ప్రతి ఏడాది ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలతో నిర్వహించడం పట్ల పూర్తి స్థాయిలో ప్రణాళిక చేర్చవేదిక సారంశం ఆదివాసి తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు తంగేళ్ల భద్రయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కార్యక్రమం జరుగుతుందని మండలంలోని ఆదివాసి యువత ప్రతి గ్రామం నుండి భారీగా పాల్గొనాలని ఆదివాసి భాష సంస్కృతి, సంప్రదాయం పట్ల యువతకు మక్కువ చూపాలని మన హక్కులను కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరు వ్యక్తి గత భాధ్యతగా నడుచుకుంటే మనం జరుపుకునే ఇలాంటి ఉత్సవాలకు నిజమైన అర్థం చేకూరుతుందని అక్షర జ్ఞానం లేని ఆనాటి పోరాట పటిమను ఐక్యతను గుర్తు చేస్తూ ప్రసంగానికి ముగింపు పలికారు జేఏసీ పెద్దలు మాట్లాడుతూ కార్యక్రమం శాంతి యుతంగా ప్రతి గ్రామంలో ఆదివాసి జెండా ఎగురవేయాలని జాతీయ అస్తిత్వం కోసం అందరు అంకిత భావంతో ముందుకు సాగాలని జల్ జంగిల్ జామీన్ నినాదానికి నిదర్శనంగా యువత ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు కల్లూరి నరసింహారావు, తుడుందెబ్బ నాయకులు, హెచ్.డబ్ల్యూ.పి.యం ఎంప్లాయ్ మాడె కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు తెల్లం శ్రీను, జేఏసీ పెద్దలు బండ్ల మునేశ్వరరావు, చాప ముత్తయ్య, చింత వెంకటేశ్వర్లు, ఇర్ప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# 6వ, తేదీ నుండి జరుగు సిపిఐ ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయండి

- సరెడ్డి పుల్లారెడ్డి (సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు)

**(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 02, పినపాక ప్రతినిధి.**



మణుగూరు: ఆగస్టు 6వ, తేదీ నుండి ప్రారంభం అయ్యే సిపిఐ ప్రజా చైతన్య యాత్రలను జయ ప్రదం చేయాలని,దీని కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి గారు వారు పిలుపు నిచ్చారు. ఆదివారం నాడు సిపిఐ పార్టీ కార్యాలయం లో సిపిఐ మణుగూరు ,పట్టణ కార్యవర్గ సభ్యులు సమావేశం జరిగింది. ఈసమావేశం కు ౦ని సర్వర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సరెడ్డి పుల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ,పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ,రైతు, కార్మిక సమస్యలు ,విద్యబి వైద్య రంగాల సంక్షోభం ,మహిళల భద్రత ,దళితులపై ఆదివాసులపై జరుగుతున్న దాడులు, రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలు ,ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని లౌకిక విలువలను కాపాడుకునేందుకు, ప్రజల హక్కులను సాధించేందుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6వ తేదీ నుండి 12వ తేదీ వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పార్టీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం నుండి ప్రజా చైతన్య యాత్ర ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని సుమారు 7 రోజులపాటు జరుగు ప్రజా చైతన్య యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూణంనేనీ సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత, జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మరియు రాష్ట్ర, జిల్లా నాయకత్వం సుమారు 100 మంది సిపిఐ ప్రజా చైతన్య యాత్రలో పాల్గొననున్నారని కావున ఈ యాత్రకు మణుగూరు లో పెద్ద ఎత్తున జన సమీకరణ మరియు 6 వ తేదీన జరుగు బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్,మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఎడారి రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, పట్టణ సహాయ కార్యదర్శి లు తోట రమేష్, చింతల దశరథశీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి సీతారాములు, నూనావత్ మంగమ్మ, ౦జ నాయుడు, సర్పంచ్ బాడిశ కల్పన,బాడిషాసతీష్, ఆదరణ రాములు, నోముల రవి కన్నెబోయిన ప్రసాద్ భీమరాజు కృష్ణ,పాల్గొన్నారు. అనంతరం ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్ విడుదల చేసారు.

# కరీంనగర్ అభివృద్ధిపైనే నా దృష్టి

- కేంద్రం నుండి మరిన్ని నిధులు రాబట్టేందుకు యత్నిస్తున్నా
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- మేయర్, డిప్యూటీ మేయర్ తో కలిసి కరీంనగర్ 24వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

అభివృద్ధిలో కరీంనగర్ కార్పొరేషన్ ను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టాలన్న దానిపైనే దృష్టిని కేంద్రీకరించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈరోజు కరీంనగర్ లోని 24వ డివిజన్ లోని బ్యాంక్ కాలనీలో రూ.50 లక్షల విలువైన యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణరెడ్డితో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అక్కడి నుండి కిసాన్ నగర్ వెళ్లిన బండి సంజయ్ పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. బోనాలంటేనే భక్తి, వీరత్వానికి ప్రతీక. బోనాలంటే కేవలం ఒక జాతర కాదు. తెలంగాణ సంస్కృతికి జీవం, భక్తి–శక్తి–సంప్రదాయాల కలయిక. లక్షలాది భక్తుల విశ్వాసానికి ప్రతీక. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో జరిగే ఈ ఉత్సవాలు కరీంనగర్ ను ఆధ్యాత్మిక సాగరంలో ముంచెత్తుతాయి. అసలు బోనాలు అంటేనే తెలంగాణ సంస్కృతికి ప్రతీక. బోనాలంటేనే తెలంగాణ ఆత్మగౌరవం. బోనాలంటేనే... జానపద కళల పండుగ. బోనాలంటేనే... కుటుంబాల కలయిక. బోనాలంటేనే...మహిళా శక్తికి ప్రతీక. బోనాలంటేనే ... ఎంతగా కార్పొరేటీకరణ జరిగినా పట్టణ, గ్రామీణ సంప్రదాయాలను సంరక్షించుకునే మహోత్సవం. బోనాలంటేనే భక్తి, సంస్కృతి, సాహసాల సమ్మేళనం. ఒక్క మాటలో చెప్పాలంటే...."బోనం అనేది కుండలో వండిన అన్నం మాత్రమే కాదు... తల్లి పట్ల





బిడ్డకు ఉన్న అపారమైన ప్రేమ. పోతురాజు నృత్యం కేవలం వినోదం కాదు... మన ఊరిని, వీధిని కాపాడే వీరత్వానికి చిహ్నం. ఇంత గొప్ప విశిష్టత ఉన్న బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరుతున్నా.

# రాఘవేంద్ర కాలనీలో ఘనంగా బోనాల వేడుక

**శంషాబాద్. ఆగస్టు 2. నేషనలిస్ట్ వాయిస్.**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్ గూడ డివిజన్ రాఘవేంద్ర కాలనీలో బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయ బద్ధంగా జరుపుకునే బోనాల వేడుకలను రాల్లగూడ లోని రాఘవేంద్ర కాలనీ అధ్యక్షుడు మామిళ్ళ అర్జున్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు తలపై బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. భక్తులు మేకలు గొర్రెలు కోడిపుంజులు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. పోతరాజుల నృత్యాల మధ్యన ఊరేగింపు సాగింది. ఈ కార్యక్రమంలో మామిళ్ల అర్జున్ యాదవ్ తో పాటు వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్, జనరల్ సెక్రటరీ కిరణ్ గౌడ్, రామసుబ్బయ్య, సత్తాజి, జేర్కొని వేణు, కృష్ణ, లక్ష్మయ్య, భీష్మ చారి, శివారెడ్డి , వినయ్, శేఖర్ రెడ్డి, వెంకటేష్ రాపోలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు



# బోనాల వేడుకల్లో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి రాజభూపాల్ గౌడ్

**శంషాబాద్. ఆగస్టు 2. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్లో ఆదివారం జరిగిన బోనాల వేడుకల్లో బిజెపి నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి పంప్కి రాజగోపాల్ గౌడ్ పాల్గొన్నారు . శంషాబాద్ డివిజన్ లోని సిద్ధాంతి, కాపుగడ్డ, ఆర్బీ నగర్, మధురనగర్ ప్రాంతాల్లోని శ్రీ అమ్మవారి దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పంతగి రాజ్ భూపాల్ గౌడ్ తొ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి భక్తులను పలకరించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మనుబోతులగూడెం గిరిజన గ్రామంలో 100 కుటుంబాలకు బట్టలు, వంట సామాన్లు, ఆటబొమ్మల పంపిణీ

- సీజనల్ వ్యాధులపై అవగాహన

**(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 02, పినపాక ప్రతినిధి.**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలంలోని మారుమూల అటవీ ప్రాంతమైన మనుబోతులగూడెం ఆది వాసీ గిరిజన గ్రామంలో Little Cause Society (NGO) ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా 100 గిరిజన కుటుం బాలకు బట్టలు, వంట సామాన్లు, అలాగే చిన్నారులకు ఆటబొమ్మలు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో Little Cause Society సంస్థ డైరెక్టర్ నిడనపల్లి ప్రసాద్ మాట్లాడుతూ, వర్షాకాలంలో ఎక్కువగా వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీటిని తప్పనిసరిగా మరిగించి లేదా శుద్ధి చేసి ఉపయోగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం, దగ్గు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో నాఙశ్రీవ ఝుబంవ నాశీఏఱవ్ఎ డైరెక్టర్ నిదానపల్లి ప్రసాద్, కో–ఆర్డినేటర్ పడిగ నారాయణ, ఎనిక శివాజీ, గ్రామ పెద్దలు, గ్రామస్థులు మరియు సంస్థ సభ్యులు పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల్లో అవసరమైన వారికి చేయూతనందిస్తూ, సేవా కార్యక్రమాలతో పాటు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను కూడా నిరంతరం కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# ఘనంగా గజ్జెల వారి అన్న ప్రసన్న వేడుక

- పాల్గొన్న అశ్వాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 02, పినపాక ప్రతినిధి.**

ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట కె.వి.ఆర్ ఫంక్షన్ హాలు నందు మిట్టగూడెం గ్రామానికి చెందిన గజ్జెల దేవేందరరెడ్డి–దివ్యశ్రీ దంపతుల మరియు అశ్వాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సూదిరెడ్డి గోపిరెడ్డి– సులక్షణ దంపతుల గార్ల మనవడు " క్రిషివిక్ హరినాథరెడ్డి" అన్న ప్రసన్న వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన... అశ్వాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో దీ=ూ పార్టీ నాయకులతో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టుపై అవగాహన లేని ముఖ్యమంత్రి, మంత్రులు

మాజీ ఎంపీ వినోద్‌కుమార్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మారం -నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 02**

ధర్మారం కాళేశ్వరం ప్రాజెక్టులపై ఎలాంటి అవగాహన లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడుతున్నారని ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన, అనుకున్న సమయానికంటే ముందే పూర్తయి రైతులకు సాగునీరు అందించిన ప్రాజెక్టు ఈ కాళేశ్వరం ప్రాజెక్టు అని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. నంది పంప్ హౌస్ డెలివరి సిస్టర్న్ ల సందర్శన అనంతరం వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై వారికి ఎలాంటి పరిజ్ఞానం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఎల్ రమణ మండిపడ్డారు కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు అనుబంధ రిజర్వాయర్ నిర్మాణాల గురించి రాష్ట్ర మంత్రులకు ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేదని మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టుల గురించి నీటిపారుదల శాఖ ఉత్తంకుమార్ రెడ్డికి ఏబీసీడీలు కూడా తెలియవని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మంత్రులు కాళేశ్వరం లో కట్టిన ప్రాజెక్టును అక్కడ ఒక గుడి కట్టినట్లుగా అనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు అనుబంధ నిర్మాణాలను ఏడాదిన్నర క్రితమే మరమ్మతులు చేయాలని ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఎన్‌డీఎస్ సమావేశంలో అధికారులు ఛీవాట్లు పెట్టడంతో దిక్కుతోచలేని స్థితిలో ప్రాజెక్టుల గురించి అవగాహన రాహిత్యంగా మంత్రులు మాట్లాడుతున్నారని వినోద్ కుమార్ పేర్కొన్నారు. గ్రావిటీ ద్వారానే ఎల్లంపల్లి నుంచి జలాలు మిడ్ మానేరు కు వెళ్తున్నాయని రాష్ట్ర మంత్రులు అనుకుంటే నంది పంప్ హౌస్ నుంచి 100 మీటర్ల ఎత్తు నుంచి డెలివరీ సిస్టర్న్ ల ద్వారా ఎగిసిపడి నంది రిజర్వాయర్ లోకి పంపిణీ చేస్తున్నారనే విషయం తెలియకపోవడం భారీ అవివేకానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, పెద్దపల్లి చొప్పదండి మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, సుంకే రవిశంకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తులా ఉమ, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, రైతుబంధు సమితి మాజి సభ్యులు పూస్కూరి రామారావు, కూరపాటి శ్రీనివాస్ , నాడెం శ్రీనివాస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధిగా జనగామ మల్లారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట ఆగస్టు 2 ఆదివారం**

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన జనగామ మల్లారెడ్డి ఆదివారం మెదక్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధిగా జనగామ మల్లారెడ్డి ఎన్నికయ్యారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా 19 89 ఓటు హక్కు రానప్పటికీ బిజెపి అభిమానిగా ఆర్ఎస్ వాసురెడ్డి, ఎమ్మెల్యేగా ఉన్నప్పటినుండి బిజెపి జెండా పట్టడం జరిగింది. 1991 నుండి ఏబీవీపీలో కొంతకాలం పనిచేయడం జరిగింది. ఆ తర్వాత బిజెపి గ్రామ అధ్యక్షునిగా మండల బీజేవైఎం ఉపాధ్యక్షుడిగా మండల బీజేవైఎం అధ్యక్షునిగా మూడుసార్లు పని చేయడం కొనసాగించారు. తర్వాత మండల బిజెపి ఉపాధ్యక్షునిగా మండల ప్రధాన కార్యదర్శిగా జిల్లా కార్యవర్గ సభ్యునిగా మరియు బిజేవైఎం అంబర్ పేట అసెంబ్లీ కన్వీనర్ గా బీజేవైఎం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శిగా మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షునిగా, పనిచేయడం కొనసాగించారు. చిన్ననాటి నుండి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా 1995లో ప్రథమ వర్ష 1996లో ద్వితీయ వర్ష పూర్తి చేసుకోవడం జరిగింది .గ్రామ ముఖ్య శిక్ష గా పనిచేయడం జరిగింది ఆర్ఎస్ఎస్ మండల ప్రచార ప్రముఖుగా పనిచేయడం జరిగింది 19 97లో 2002లో నాపై నా కుటుంబం పై నక్సలైట్లు దాడి చేసి కొట్టడం ,మా తండ్రి గారి కాలు విరగొట్టి విపరీతంగా కొట్టడం ,అయినా వెనుకడుగు వేయకుండా నమ్మిన సిద్ధాంతం గురించి పట్టిన జండాను వదలకుండా భారత మాత సేవలో నిరంతరం పనిచేస్తూ వచ్చారు. రామ మందిర ఉద్యమంలో కర సేవకునిగా చురుకుగా పాల్గొనడం కొనసాగించారు మెదక్ జిల్లా పటాన్ చెరువు దగ్గర రుద్రారం గ్రామంలో ఉన్నటువంటి ఆల్కబిర్ ఫ్యాక్టరీని మూసివేయాలని అప్పటి రాష్ట్ర నాయకుడు మెదక్ మాజీ ఎంపీ టైగర్ నరేంద్ర వంటి వారితో పెద్ద ఎత్తున ఉద్యమంలో పాల్గొని గ్రామ గ్రామములో వాల్ రైటింగ్ చేయడం కొనసాగించారు. రామ మందిరం విషయములో మరియు ఆల్ కబీర్ విషయంలో నాడు లాటి చార్జీలో గాయపడటం జరిగింది. బిజెపి ఇచ్చిన ప్రతి ఉద్యమ కార్యచరణని అమలు చేస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా నాయకుడిగా కొనసాగుతున్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని నిరాహార దీక్షలు రాస్తారోకోలు రైలు రోకో కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది నేడు బిజెపి మెదక్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ ఎన్ రాంచందర్ రావు గారికి మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ రఘునందన్ రావు అన్న గారికి మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గౌరవ శ్రీ వాల్దాస్ మల్లేశం గౌడ్ మెదక్ జిల్లా బిజెపి ఇన్చార్జ్ బొక్క నరసింహారెడ్డి , హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను.



# బాధిత కుటుంబానికి భరోసా

మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

రూ.18 లక్షల వ్యయంతో యువకుడికి చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ నాంపల్లి మండలం ఆగస్టు 2**






ప్రజలకు అండగా నిలుస్తూ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. నల్గొండ జిల్లా నాంపల్లి మండలం ఫకీర్‌పురం గ్రామానికి చెందిన ముదిగొండ కృష్ణయ్య (23) తీవ్ర అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉండగా,ఆయనకు మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో సుమారు రూ.18 లక్షల వ్యయంతో చికిత్స అందించడంతో కృష్ణయ్య ఆరోగ్య పరిస్థితి మెరుగుపడి ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. క్లిష్ట పరిస్థితుల్లో విలువైన సహాయం అందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మానవత్వాన్ని,కుటుంబ సభ్యులు హృదయపూర్వకంగా కొనియాడారు. పార్టీలకు అతీతంగా అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తూ ప్రాణాలను కాపాడుతున్న రాజగోపాల్ రెడ్డి సేవలను జీవితాంతం మరువలేమని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంతటి మానవత్వం కలిగిన నాయకుడు తమ ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉండడం తమ అదృష్టమని ఫకీర్‌పురం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# రిహాబ్ బుద్ధలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 2**

ఆదివారంఖమ్మంనగరంలోని రిహాబ్ బుద్ధలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత, భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్యవర్గ సభ్యులు గోంగూర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్నేహబంధం యొక్క గొప్పతనాన్ని, సమాజ సేవలో స్నేహితుల సహకారం ఎంత ముఖ్యమో తెలియజేస్తూ అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. షేక్ ఏడుకొండలు , ఫిజియోథెరపిస్టు డా. అఖిలేష్ , ఖమ్మం జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా. బంధం హనుమంతరావు , మేడ నరసింహారావు , రిహాబ్ బుద్ధ మేనేజర్ రాయల శ్రీకాంత్ , శ్రీ రక్ష హాస్పిటల్ డిజిటల్ మీడియా ప్రతినిధి గజ్జెల శ్రీనివాస్ , మణికాంత్ తదితరులు పాల్గొని ఒకరినొకరు అభినందించుకుంటూ స్నేహితుల దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. స్నేహమే జీవితానికి బలం సేవే మన బంధానికి అర్థం. అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు!



# సీనియర్ సిటిజన్స్ స్నేహితుల దినోత్సవం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గాంధీనగర్ హనుమాన్ మందిర్లో చేపూరి బుచ్చయ్య అధ్యక్షతన కోడం నారాయణ కార్యనిర్వహణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్: జనపాల శంకరయ్య సూచనల మేరకు స్నేహితుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడుతూ స్నేహమంటే శ్రీకృష్ణ కుచేలుల మాదిరిగా ఉండాలని జీవితాంతం ఆసరాగా ఒకరికొకరి అండగా నిలిచేదే స్నేహమని చెప్పారు. అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య మాట్లాడుతూ అందరం కలిసి మెలిసి ఉంటే అదే సుఖంగా ఉంటాం మనస్ఫూర్తిగా కలిసి ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. దొంత దేవదాసు మాట్లాడుతూ స్నేహమేరా జీవితం! స్నేహమేరా శాశ్వతం! అంటూ గానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎనుగుల ఎల్లయ్య ,కోశాధికారి దొంత దేవదాసు, కార్యదర్శి అంకారపు జ్ఞానోబా గౌరిశెట్టి ఆనందం. తదితరులు పాల్గొన్నారు.



# దళితులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ తో ప్రయోజనం ఏమిలేదు

**- బిజెపి జిల్లా నాయకులు మామిడిపల్లి ప్రసాద్**

**వెల్గటూర్ ఆగస్టు02 (నేషనలిస్ట్ వాయిస్)**



తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ధర్మపురి నియోజకవర్గ శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో ధర్మపురి నియో జకవర్గంలో దళిత సామాజిక వర్గానికి తీరని అన్యాయమే తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మామిడిపల్లి ప్రసాద్ ఆరోపించారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు చెందిన మంత్రిత్వ శాఖ లో లావాదేవిలన్నీ ఇదే నియోజకవర్గంలోని ఒకే మండలం లోని అగ్రవర్గానికి చెందిన ఇద్దరు నాయకుల చేతిలో ఉండడంతో, ప్రజలంతా అసలు మంత్రిని మరిచి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల సర్పంచులు కూడా షాడో మంత్రుల భజనకు అలవాటు పడ్డారని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో దళితులందరికీ అంబేడ్కర్ అభయహస్తం పథకం ద్వారా రూ. 120000/- అందజేస్తామని ప్రకటించిన విషయం అసలు దళితమంత్రికైనా గుర్తుందా అని ప్రశ్నించారు.? ఎన్నికల్లో ప్రకటించిన దళిత సంక్షేమ పథకాలను మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పుకోసం ఆయనతో అంటగాగుతున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పునరాలోచించి దళిత సామాజిక వర్గాన్ని విస్మరించకుండా, అక్కున చేర్చుకొని తన హయాంలో దళితులకు తగిన న్యాయం చేస్తే పురోగతి, లేదంటే అధోగతి తప్పదని మామిడిపల్లి ప్రసాద్ హితవు పలికారు.

# ఆడుకుంటూ వెళ్లి నీటి కుంటలో మునిగి బాలుడి విషాదాంతం

**శంకరపట్నం, ఆగస్టు 2 నేషనలిస్ట్ వాయిస్ ) :**



శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. ఆడుకుంటూ వెళ్లిన ఎనిమిదేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు నీటి కుంటలో మునిగి మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన వీనా సాహిని, భవిత దేవి దంపతులు ఉపాధి కోసం కొంతకాలంగా మొలంగూర్ గ్రామానికి వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.వారి కుమారుడు రిత్విక్ (8) ఆదివారం మధ్యాహ్నం ఇంటి సమీపంలో ఇతర పిల్లలతో కలిసి ఆడుకుంటూ వెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు సమీపంలోని నీటి కుంటలో జారి పడినట్లు సమాచారం. బాలుడు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు గాలింపు చేపట్టగా, కొద్దిసేపటి తర్వాత కుంటలో అతడి మృతదేహం కనిపించింది. ఈ ఘటనతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఇండియన్ గ్యాస్ వారు ఈ నెల 15 లోపు ఈ-కేవైసీ చేయించుకోవాలి

**పె న్ పహాడ్, ఆగస్టు 2 నేషనలిస్ట్ వాయిస్:**

ఇండియన్ గ్యాస్ వినియోగదారులు అందరూ ఈ నెల 15వ తేదీ లోపు తప్పనిసరిగా తమ గ్యాస్ కనెక్షన్‌కు ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవాలని పెన్ పహాడ్ మండల కేంద్రంలోని శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ఇండియన్ గ్యాస్ డీలర్ గుండపునేని అనిత రాజశేఖర్ కోరారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ కనెక్షన్ కలిగిన ప్రతి ఒక్కరూ నిర్ణీత సమయంలోగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.నిర్ణీత గడువు లోపు ఈ-కేవైసీ పూర్తి చేసుకున్న వినియోగదారులకు మాత్రమే ఒక గ్యాస్ సిలిండర్ ధర రూ. 1016 లు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ గడువు ముగిసేలోగా ఈ-కేవైసీ చేయించుకోని యెడల, సబ్సిడీ నిలిచిపోయి ఒక గ్యాస్ సిలిండర్ ధర రూ. 2500 ల వరకు పెరిగే అవకాశం ఉంటుందని వినియోగదారులను హెచ్చరించారు.కావున, పెన్ పహాడ్ మండల పరిధిలోని ఇండియన్ గ్యాస్ వినియోగదారులు అందరూ ఆఖరి నిమిషం వరకు వేచి చూడకుండా, వెంటనే తమ ఆధార్ కార్డు, గ్యాస్ పాస్ బుక్, రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌తో స్థానిక గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి లేదా ఆన్‌లైన్/యాప్ ద్వారా త్వరగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మంలో దాడి లంబాడీల స్మశాన వాటిక పరిరక్షించాలని - మంత్రి పొంగులేటికి వినతి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 2**

ఖమ్మంలో సుమారు 150 సంవత్సరాల నుండి నగరం నడిబొడ్డున ఉన్న దాడి లంబాడీల స్మశాన వాటికను పరిరక్షించాలని దాడి లంబాడీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి డుంగ్రోతు శేఖర్ కోరారు. దాడి లంబాడీల స్మశాన వాటిక ఉన్న ప్రాంతంలో మున్నేరు వాగు రిటర్నింగ్ వాల్ నిర్మించడానికి ప్రభుత్వ అధికారులు సర్వే చేస్తున్నారని. ప్రజా ప్రయోజనాల కోసం నిర్మాణం చేపట్టే రిటర్నింగ్ వాల్ కు వ్యతిరేకం కాదని అదే ప్రదేశంలో ఉన్న దాడి లంబాడీల స్మశాన వాటికను పరిరక్షించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి దాడి లంబాడీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం దాడి లంబాడి హక్కుల సాధన సమితి (డి.ఎల్.హెచ్.ఎస్.ఎస్ ) రాష్ట్ర కార్యదర్శి శేఖర్ నాయక్ మాట్లాడుతూ. ఖమ్మం నగరంలో మున్నేరు రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం సర్వే చేస్తున్న ప్రాంతాన్ని దాడి సమాజ యువకులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు, అందరు కలిసి వెళ్లి పరిశీలించడం జరిగిందని. తమ పూర్వీకుల స్మశాన వాటిక ఈ విధంగా కూల్చివేస్తే రాబోయే తరానికి మేంఏం జవాబు ఇస్తామని సంబంధిత అధికారులకు దాడి లంబాడి హక్కుల సాధన సమితి (డి.ఎల్.హెచ్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎవరు కూడా పట్టించుకునే నాధుడు లేడని, పట్టు వదలని విక్రమార్కుల దాడి లంబాడి యువకుల సైన్యం వెనకడుగు వెయ్యకుండా జిల్లా కలెక్టర్ కి, ఆర్డిఓకి, ఎంఆర్ఓకి, సంబంధిత అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశామన్నారు. అధికారులు హామీ ఇచ్చిన తర్వాత కూడా ముగ్గురు జిల్లా కలెక్టర్లు బదిలీ కావడం జరిగిందని తెలిపారు. ముగ్గురు సంబంధిత మండల ఎమ్మార్వోలు తహసీల్దారులు బదిలీ కావడం. అయినా ఉద్యమం ఆగలేదని ఏ అధికారి రాజకీయ నాయకులు పట్టించుకోకపోవడంతో దాడి లంబాడి హక్కుల సాధన సమితి (డి.ఎల్.హెచ్.ఎస్.ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషోర్ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ ఆశ్రయించడంతో జాతీయ ఎస్టీ కమిషన్ సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేయడంతో హుటాహుటిన పని ఆపేసి పట్టణంలోనే వేరే దగ్గర భూమి కేటాయిస్తామని ఎస్టీ కమిషన్ కు సమర్పించిన నివేదికలో తెలపనైనదన్నారు. కానీ ఖమ్మం పట్టణంలో ఉన్న రాజకీయ నాయకుల వల్ల ఆ భూమి కేటాయించడంలో జాప్యం జరిగింది. కొంత భాగము స్మశాన వాటిక పోయిన తర్వాత ఇప్పుడు జిల్లా అధికారులు వేరే దగ్గర ఖమ్మం పోలేపల్లి రెవెన్యూ విలేజ్ యందు సర్వే నంబర్ విస్తీర్ణము సర్వే నంబర్ 152/1/పి ఎండ్ 153/1/పి విస్తీర్ణము 2.00 ఎకరాల భూమి దాడి లంబాడీల స్మశాన వాటిక కొరకై రెండు ఎకరాల పైన భూమి కేటాయించి సర్వే చేసి హద్దులు కూడా చేయించారని తెలిపారు. స్మశాన వాటిక భూమి కేటాయింపు కోసం ఉద్యమంలో మాకు వెన్నంటు ఉండి వారి అపారమైన సూచనలు, సలహాలు ఇచ్చిన దాడి లంబాడి హక్కుల సాధన సమితి (డి.హెచ్.ఎల్.ఎస్.ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రుడావత్ రఘు నాయక్ కి మరియు స్మశాన వాటిక భూమి కేటాయించడంలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మాత్యులు పొంగిలేటి నివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. డాడీ లంబాడీల స్మశాన వాటికకు కేటాయించి భూమికి స్మశాన వాటిక అభివృద్ధికి చుట్టూ ప్రహరీ గోడ మరియు విద్యుత్ మరియు నీటి వసతి కల్పించాలని దానికై బడ్జెట్లో (నిధులు) కేటాయించాలని వినతి పత్రంలో కోరనైందని తెలియజేశారు. అందుకు మంత్రి పొంగులేటి స్పందించి తక్షణమే మున్సిపల్ కమిషనర్ కి ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాడీ లంబాడి హక్కుల సాధన సమితి ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు దేవత్ కాళిదాస్. కార్యదర్శి. రత్నావత్ దినేష్ కుమార్. కోశాధికారి. రత్నావత్ ఉపేందర్. రాష్ట్ర నాయకులు.



డోన్మాన్ వెంకట్రావు. రాష్ట్ర నాయకులు. డుంగ్రోత్. మణికంఠ. సహాయ కార్యదర్శి. దేవత్ ప్రసాద్. జిల్లా కార్యవర్గ సభ్యులు. డుంగురోతు. విక్కీ. రత్నావత్. సంతోష్ కుమార్. డోన్ వన్ దుర్గ. దేవత్ విజయ్. డుంగ్రోత్ దాసు. డోన్మాన్ వినయ్. డుంగ్రోత్ వీరబాబు. ఆర్. జయ. సలహాదారుడు. డోన్ వన్ టోపీ శీను. జె. శేఖర్. దేవత్ అంకుష్. డోంగ్రోత్ జాను. డోన్ వన్ శీను. డోంగ్రోత్ బొచ్చు శీను.. డొంగురోతు రాంబాబు. తాజ్మత్ వెంకట్. రత్నావత్ వెంకన్న. డోంగ్రోత్ నాగరాజు. రత్నావత్ బాబు. దేవత రవికుమార్. వికలాంగుల జిల్లా నాయకులు. డోన్మాన్ నాగరాజు. డోంగ్రోత్. తొండ సాయి వెంకట్. డోన్మాన్. బొక్కో జయరాం.. డోన్మాన్ గణేష్. డొంగురోతు. సుశీల్. డోంగ్రోట్. శ్యామ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులలో భక్తి భావం పెంపొందించాలి!

**సుల్తానాబాద్ ఆగస్టు-02 నేషనలిస్ట్ వాయిస్**





చిన్నారుల్లో భక్తి భావాన్ని పెంపొందించేందుకు నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పది సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారులు 'జై శ్రీరామ్ అనే నామాన్ని ఐదు వందల పదహారు సార్లు రాసినందుకు వారికి ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుమ్మ రాజ్‌కుమార్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆధునిక యుగంలో చిన్నారులకు ఆధ్యాత్మిక విలువలు, భక్తి భావం అలవర్చేందుకు ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో పదిహేను సంవత్సరాల లోపు పిల్లల కోసం కూడా మరిన్ని భక్తి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.స్వల్ప వ్యవధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, సుమారు ఐదు వందల మందికి పైగా చిన్నారులు పాల్గొన్నారని చెప్పారు. విడతల వారీగా పాల్గొన్న చిన్నారులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్, యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు చిలగాని విశ్వనాథ్, తుమ్మ నిశాంత్, మెగా బ్లడ్ డోనర్ గాలిపల్లి కుమార్, రమేష్, శివ, న్యూ హరిజన్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న, గుంటి రాకేష్, పలువురు చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# కమ్యూనిస్టుగా బ్రతికిన చినపంగి లచ్చయ్య చిరస్మరణీయుడు

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు**

**పెన్ పహాడ్ ఆగస్టు 2 నేషనలిస్ట్ వాయిస్ :**

తన తుది శ్వాస వరకు క్రమశిక్షణ గలిగిన కమ్యూనిస్టుగా బ్రతికిన చిన్నపంగి లచ్చయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు . శనివారం చీదెళ్ల గ్రామంలో అనారోగ్యంతో మరణించిన లచ్చయ్య పార్థిక దేహం వద్ద నివాళులర్పించి అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొని వారు మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తనదైన పాత్ర పోషించిన తన తండ్రి చినపంగి గోపయ్య అడుగుజాడల్లో చివరివరకు ఎర్రజెండాన్ని భుజానికి ఎత్తుకొని లచ్చయ్య జీవించాడన్నారు. గ్రామంలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఎర్రజెండా నాయకత్వంలో జరిగిన పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించాడని వారు కొనియాడారు. గ్రామ సమస్యలు పరిష్కారం చేయడంలో గ్రామంలో సిపిఎం పార్టీని బలోపేతానికి తన వంతు పాత్రను నిర్వర్తించాడన్నారు. అనేక బూర్జువ పార్టీల ప్రలోభాలకు లొంగకుండా కష్టనష్టాలను ఎదుర్కొని పేద ప్రజల విముక్తి మార్గం కేవలం ఎర్రజెండానని విశ్వసించి , సమ సమాజాన్ని స్వప్నిస్తూ తుది శ్వాసను విడిచిన కామ్రేడ్ చిన్నపంగి లచ్చయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పునరంకితం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, రణపంగా కృష్ణ,మడ్డి అంజిబాబు, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, గుర్రం గోపాల్ రెడ్డి స్వరాజ్యం , చిన్నపంగా తిరుపయ్య, గోపి, సతీష్ మణి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ**

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి ఆర్టీసీ డిపోకు చెందిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఆదివారం రాష్ట్ర జరనల్ సెక్రెటరీ సత్యన్న ఆధ్వర్యంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ని కలిసి తమ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ, వనపర్తి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసుకున్న కుర్చీలను తొలగించారని, వాటిని తిరిగి అదే ప్రదేశంలో ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు.అలాగే విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చారు సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో, ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు బస్టాండ్ ఆవరణలో సిమెంట్ కుర్చీలను తిరిగి ఏర్పాటు చేసే విషయంలో అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తానని విశ్రాంత ఉద్యోగులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు, కోశాధికారి, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పలువురు విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.




# వ్యవసాయం - పశు పోషణపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ

**- ఆదివారం తన వ్యవసాయ పొలంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**పెబ్బేరు ఆగస్టు02 (నేషనలిస్ట్ వాయిస్ )**

ఓవైపు ఎమ్మెల్యేగా సమర్థవంతమైన పాలన చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూనే మరోవైపు వ్యవసాయంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం తన వ్యవసాయ పొలానికి వెళ్లారు. అక్కడ చేపడుతున్న వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించారు.ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా ఆయిల్ పామ్ సాగు ఏర్పాటు చేయనున్న పొలాన్ని పరిశీలించి, భూసార పరిస్థితులు, సాగుకు అనుకూలత, చేపట్టాల్సిన ఏర్పాట్లపై సిబ్బందితో చర్చించారు.అనంతరం ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న ఆవుల వద్దకు వెళ్లి స్వయంగా అరటిపండ్లు తినిపించారు.వాటి ఆరోగ్య పరిస్థితి, పోషకాహారం, సంరక్షణ విధానాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పశువుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సమయానికి మేత, పోషకాహారం, తాగునీరు, వైద్య పరీక్షలు అందేలా చూడాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రంలో ప్రతి పనిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ, పశువుల సంరక్షణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.



# ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ ను పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు

## వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత కెసిఆర్ దే

**వెల్గటూర్ ఆగస్టు02 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల పుణ్యక్షేత్రం లో శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సీ ఎల్. రమణ,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్,దాసరి మనోహర్ రెడ్డి, కరీంనగర్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ,మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అనంతరం ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కూడా గోదావరి నది ప్రవహిస్తున్నప్పటికీ, ఆనాటి ప్రభుత్వాలకు సరైన దృష్టి, ఆలోచన లేకపోవడం వల్ల నీటిని నిల్వ చేసి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయలేకపోయారని విమర్శించారు.గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా కాలువలు తవ్వి, రూ. 6,000 కోట్లు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వద్ద గేట్లు అమర్చలేదు, నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకపోవడంతో పాటు రాయపట్నం వంతెన పనులు కూడా పూర్తి కాలేదని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత వ్యవసాయ, నీటిపారుదల రంగానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. యుద్ధప్రాతిపదికన రాయపట్నం బ్రిడ్జి పనులను పూర్తి చేసి, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గేట్లు అమర్చి నీటిని నిల్వ చేయడం జరిగిందన్నారు.ఎల్లంపల్లిని కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా రీడిజైన్ చేసి, గోదావరి జలాలను తెలంగాణ ప్రాంతానికి పూర్తిస్థాయిలో వినియోగపడేలా చేశారని వివరించారు.ఎల్లంపల్లి అనేది ఒక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మాత్రమే.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి కాకముందు ఎల్లంపల్లి విస్తృత వినియోగంలోకి రాలేదని, అది కేవలం నీటిని నిల్వ ఉంచే పరిమిత పాత్ర పోషించిందని చెప్పారు.కాళేశ్వరం ప్రారంభించిన తర్వాతే అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి వరకు అలాగే అక్కడ నుండి నంది మేడారం, కొండ పోచమ్మ సాగర్ వరకు విస్తృత స్థాయిలో నీటిని ఎత్తిపోసే అవకాశం కలిగిందన్నారు. మేడిగడ్డ నుండి ఎల్లంపల్లి వరకు ఉన్న మూడు బ్యారేజీల నిర్మాణ వ్యయం మొత్తం రూ. 94,000 కోట్ల బడ్జెట్‌లో దాదాపు 10% పరిధిలోనే ఉందని, మిగిలిన భారీ భాగం మిగతా రిజర్వాయర్లు, పంప్‌హౌస్‌లు, గ్రావిటీ కెనాళ్ల నిర్మాణానికే వెచ్చించబడిందని వివరించారు. కాళేశ్వరం అనేది కేవలం ఒక్క స్థానానికి లేదా ఒక్క బ్యారేజీకి పరిమితమైనది కాదని, అనేక రిజర్వాయర్లు, పంప్‌హౌస్‌లు, కెనాళ్ల కలయికతో ఏర్పడిన అతిపెద్ద ఎత్తిపోతల పథకమని స్పష్టం చేశారు.నిర్మాణాలు గనుక పూర్తికాకపోతే ఎల్లంపల్లి నుంచి నీళ్లు ఏ విధంగా వెళ్తాయో ప్రభుత్వం చెప్పాలి. ఆకాశం నుండి పోతాయా లేదా ఏమైనా మాయా మంత్రాలు చేస్తారా..? అని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం వర్షాలు పడి నీళ్లు రావడంతో రైతులు ఉపశమనం పొందారని. నీళ్లు రాకముందు కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీళ్లు ఎత్తాలని రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరూ డిమాండ్ చేశారు.డిమాండ్ చేసినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. దేవుడు కరుణించి వర్షాలు పడి నీళ్లు వస్తే, ఆ నీళ్లను కూడా రాజకీయం చేస్తూ కెసిఆర్ ని, కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ అనేది కేవలం ఒక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్ట్ లేకపోతే అక్కడికి నీళ్లు ఎక్కడి





నుండి వస్తాయో ప్రజలు గమనించాలి. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను, నిజాలను ప్రజలకు తెలియజెప్పడానికే ఈ సందర్శన ఏర్పాటు చేసుకున్నాం అని కొప్పుల ఈశ్వర్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రామ్ చందర్ గౌడ్, సింహాచలం జగన్, పత్తిపాక వెంకటేష్,జూపాక కుమార్,కొప్పుల సురేష్,రంగు తిరుపతి,ఎర్రోళ్ల మహేష్,బలసని రవి, పోడేటి రవి,హనుమల తిరుపతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా స్నేహితుల దినోత్సవం

### స్నేహితులుంటేనే ఆరోగ్యం,ఐశ్వర్యం ప్రాప్తి..

**నాగర్ కర్నూల్, ఆగస్టు 2 నేషనలిస్ట్ వాయిస్**

జై గౌడ జిల్లా మహిళా సంఘం ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జై గౌడ మహిళా జిల్లా అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి కాలంలో స్నేహితులు తక్కువ సంఖ్యలో ఉంటున్నారని అన్నారు. పూర్వకాలంలో కనీసం వందమంది మిత్రులు ఉండేవారని, నేటి సంఖ్య పదులకు చేరిందని అన్నారు.స్నేహితులతో మెహంది కార్యక్రమాన్ని జరిపారు.ఏ సందర్భాన్నికైనా స్నేహితులుంటేనే కార్యం ముందుకు వెళుతుందని, స్నేహితుల సహకారం తోడ్పాటు ప్రతి ఒకరికి అవసరమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు జ్యోతి, నిర్మల,దివ్యా , కవిత, హేమలత, పద్మ,స్రవంతి, జయశ్రీ, సరస్వతి,శోభ,లక్ష్మి, గీత,గౌడ బంధువులు తదితరులు.



# కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకుడు మర్రి నిరంజన్ రెడ్డి

### - బాధిత కుటుంబానికి 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**ఇబ్రహీంపట్నం, 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మర్రి నిరంజన్ రెడ్డి కార్యకర్త కుటుంబానికి మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. మంచాల మండల పరిధిలోని ఆంబోత్ తండా గ్రామానికి చెందిన రమావత్ చందర్, మౌనిక దంపతుల కుమారుడు నగరంలోని సంరక్ష హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బాబు వైద్య ఖర్చుల కోసం తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబం నేడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు మర్రి నిరంజన్ రెడ్డి ని కలిసి బాబు ఆరోగ్య పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన మర్రి నిరంజన్ రెడ్డి సంరక్ష హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి రోగికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అంతేకాకుండా వైద్య ఖర్చుల నిమిత్తం బాబు తండ్రి రమావత్ చందర్ కి ఈరోజు 50,000 యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి కి కన్నీటితో కృతజ్ఞతలు తెలియజేస్తూ, కష్టకాలంలో అండగా నిలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు స్థానిక నాయకులు మాజీ ఉపసర్పంచ్ రాజు, వార్డు మెంబర్ హరి, గ్రామస్తులు హనుమంతు, మోహన్, సిద్దు, రాజు, దత్తు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేద, బాధిత కుటుంబాలకు అండగా ఉంటుంది. కార్యకర్తల కుటుంబాలు మన కుటుంబాలే. బాబు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు. ఇలాంటి సహాయ కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



# ఖమ్మం లో అమృత మెస్‌ను సందర్శించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 2**

ఖమ్మం విజయ డైరీ ఎదురుగా ఇటీవల నూతనంగా ప్రారంభించబడిన అమృత మెస్ యాజమాన్యం ఆహ్వానం మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మెస్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా మెస్ యాజమాన్యం పువ్వాడ అజయ్ కుమార్ ని శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం మెస్‌లోని వసతులు నిర్వహణను పరిశీలించిన పువ్వాడ అజయ్ కుమార్ నాణ్యమైన ఆహారం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించిన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అమృత మెస్ మంచి పేరు సంపాదించి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అమృత మెస్ నిర్వాహకులు కన్నేటి పృథ్వీ చిలకల చందర్ రావులకు మాజీ మంత్రి పువ్వాడ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చు విజయ్ కుమార్ పగడాల నాగరాజు దేవభక్తిని కిశోర్ బాబు కూరాకుల వలరాజు గొల్లపూడి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు ఆగస్టు02 (నేషనలిస్ట్ వాయిస్ )**

పెబ్బేరు పట్టణానికి చెందిన వల్లపు రేఖ,సత్యనారాయణ రెడ్డి దంపతుల మనవడు, యు.ఎస్. నిత్య రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి దంపతుల కుమారుడు నైతిక రెడ్డి డోలారోహణ (ఉయ్యాల) కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పిల్లల జీవితంలో డోలారోహణ వంటి శుభకార్యాలు చిరస్మరణీయమైనవని అన్నారు. ఇలాంటి వేడుకలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం చిన్నారిపై కుటుంబ సభ్యులకు ఉన్న ప్రేమ,ఆప్యాయతలకు ప్రతీక అని పేర్కొన్నారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి,కృష్ణ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగాపురం బి. రాంచంద్రారెడ్డి, రాములు యాదవ్,భాను ప్రకాష్ రెడ్డి,యుగేందర్ రెడ్డి,నాగరాజు,మహేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం అభివృద్ధికి కేంద్రం పెద్దపీట

### - మోదీ, గడ్కరీ చిత్రపటాలకు పాలాభిషేకం.
### - అట్టహాసంగా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రారంభం
### - కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 02**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవేను ప్రారంభించిన సందర్భంగా ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. కేంద్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా ప్రగతికి పెద్దపీట వేస్తుండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రధాని మోదీ, కేంద్ర జాతీయ రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీల చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం విశ్వగురువుగా, ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా నిలబడుతోందని కొనియాడారు. దేశ ప్రగతితో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, ముఖ్యంగా ఖమ్మం జిల్లా కోసం కేంద్రం విశేషంగా కృషి చేస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'భారతమాల పరియోజన' ప్రాజెక్టు కింద మంజూరైన తల్లంపాడు-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవేతో పాటు, నాగపూర్-అమరావతి హైవేలు ఖమ్మం జిల్లాకు కేంద్రం ఇచ్చిన 'వరమాల'గా ఆయన అభివర్ణించారు.సుమారు రూ. 3,700 కోట్లకు పైగా భారీ వ్యయంతో నిర్మిస్తున్న/నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారుల వల్ల జిల్లా రవాణా స్వరూపం పూర్తిగా మారిపోతుందన్నారు. ఇవి జిల్లాలో పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ కలను సాకారం చేస్తూ, ఇంతటి భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినందుకు ఖమ్మం జిల్లా ప్రజల పక్షాన, భారతీయ జనతా పార్టీ తరఫున ప్రధాని మోదీకి, మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు, నాయకులు నున్న రవి , జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి శ్రీరామ నేనిమణి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మంద సరస్వతి,ఆర్ వి ఎస్ యాదవ్, నాయకుడు రవి రాథోడ్, రీగన్ ప్రతాప్, విజయరాజు, నకరికంటి వీరభద్రం, నలమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సేవే లక్ష్యంగా.. మునుగోడులో 16వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/మునుగోడు మండలం ఆగస్టు 2**



నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు నిరుపేదలకు వరంగా మారుతున్నాయి. నియోజకవర్గంలో ఎవరూ కంటి సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మాతృమూర్తి పేరుతో ప్రారంభిం చిన ఈ సేవా కార్యక్రమం కంటి విప్లవంగా కొనసాగుతోంది.ఆదివారం మునుగోడులోని క్యాంపు కార్యాలయం ఆవరణలో 16వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి నియోజకవర్గ ముఖ్య నాయకులు శిబిరాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు నిర్వహించిన 15 విడతల శిబిరాల ద్వారా మొత్తం 11,654 మందికి కంటి పరీక్షలు,2,490 మందికి కంటి శస్త్రచికిత్సలు,5,272 మందికి ఉచిత కళ్లజోళ్లు పంపిణీ చేశారు.మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు,చండూరు, నాంపల్లి,మర్రిగూడ, ఘట్టుప్పల్, నారాయణపూర్, చౌటుప్పల్ తదితర మండలాల్లో విడతల వారీగా శిబిరాలు నిర్వహించి వేలాది మందికి వైద్య సేవలు అందించారు. 16వ విడత శిబిరంలో 415 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా,157 మంది కంటి శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిని హైదరాబాద్ నానక్‌రాంగూడలోని శంకర కంటి ఆసుపత్రికి ఉచిత శస్త్రచికిత్సల కోసం తరలించారు.మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో 10 వేల మందికి పైగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో,ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి.

# బోనాల పండుగ జాతరోచ్చారో సాంగ్ పోస్టర్ ఆవిష్కరణ

**పెబ్బేరు ఆగస్టు02 నేషనలిస్ట్ వాయిస్.**

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని నేటి లీడర్ మ్యూజిక్ ఛానల్ ఆధ్వర్యంలో రూపొందిన "బోనాల పండుగ జాతరోచ్చారో" జానపద గీతం పోస్టర్‌ను ఆదివారం సాయంత్రం ఘనంగా ఆవిష్కరించారు.ఇటీవల శ్రీ గంగమ్మ దేవాలయం మరియు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయాల్లో చిన్నారుల నృత్యాలతో ఈ జానపద గీతం చిత్రీకరణను విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత, ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మరియు స్థానిక ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ చేతుల మీదుగా సాంగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గీతాన్ని టీవీలో వీక్షించిన అతిథులు, కొరియోగ్రాఫర్ నవీన్, గేయ రచయిత, నిర్మాత బాలవర్ధన్, అలాగే సాంగ్ నిర్మాణంలో భాగమైన టీమ్ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే జానపద గేయాలను మరింత సృజనాత్మకంగా రూపొందిస్తూ, ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కళాకారుల ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని మంచి సృజనాత్మక కార్యక్రమాలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వేమారెడ్డి, దయాకర్ రెడ్డి, బుజ్జి, అస్కని ఆనంద్, మేకల, కర్రెస్వామి, ఎల్లయ్య,రాములు యాదవ్, సర్వారెడ్డి, రణధీర్, గ్రామ పెద్దలు, భక్తులు, కళాకారులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.





# ఖజానా శాఖలో పనిచేయడం ఎంతో సంతృప్తి ఇచ్చింది

## - జిల్లా ట్రెజరీ అధికారి వెంకటపల్లి సత్యనారాయణ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 2**

ఖజానా మరియు అకౌంట్స్ శాఖలో 31 సంవత్సరాలుగా సుదీర్ఘ ప్రయాణం చేసి సర్వీస్ నందించి డిటిఓ మహబూబాబాద్ నందు డిటిఓ గా ఉద్యోగ విరమణ పొందిన వెంటపల్లి సత్యనారాయణ కి మహబూబాబాద్ లో ఖజానా శాఖా సిబ్బంది ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరైనారు, ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంటపల్లి సత్యనారాయణ గారు వివిధ హోదాలలో ట్రెజరీలో పనిచేస్తూ ఎంతో విలువైన సేవను అందించారని ట్రెజరీ డిపార్ట్మెంట్ కి సంబంధించి

**ఖజానా చరిత్ర - పరిణామాలు**

పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమని ఇది ఉద్యోగులకు ట్రెజరీ చరిత్రను తెలుసుకోవడానికి మరియు ఆచరణలలో ఉపయోగపడుతుందని వివరించారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మహబూబాబాద్ పురుషోత్తం. ఖమ్మం టీజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి టీజీవో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రఫీ, షేక్ ఖాజా మియా, బానోత్ దస్రు ఎన్. వి. కృష్ణారావు జి శ్రీనివాస్ రామకృష్ణ షరీఫ్ బాబా దుర్గాప్రసాద్ టి వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు ప్రసన్నకుమార్ శారద సునీత ఉదయ భాస్కర్ సాగర్ కృష్ణ యాదవ్ రామకృష్ణ వెంకన్న రమేష్ సుందర్ రవిచంద్ర, ప్రవీణ్ రవీంద్ర బాబు ప్రసన్న కుమార్ రాజా సాహెబ్ సాయి ప్రవీణ్ వెంకటేశ్ యాదవ్ పృథ్వి కోలా వెంకటేశ్వర్లు మధిర వెంకటేశ్వర్లు ఫణిరాజకుమార్ విజయకుమార్ సౌజన్య జ్యోతి రమణ పద్మావతి శైలజ ఉమ్మడి ఖమ్మం జిల్లా గెజిటెడ్ అధికారులు, టీఎన్జీవోస్, పెన్షనర్స్ అసోసియేషన్స్, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు, ఖమ్మం జిల్లా ఖజానా కార్యాలయం సిబ్బంది కొత్తగూడెం జిల్లా ఖజానా కార్యాలయ సిబ్బంది మహబూబాబాద్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొని సార్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.





# నాయకుల పర్యటనతో గులాబీ పార్టీలో కొత్త జోష్

## ధర్మారంలో ఘన స్వాగతం పలికిన గులాబీ దండు

**ధర్మారం -నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 02**





ధర్మారం కాళేశ్వరం ప్రాజెక్టు అను బంధ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని పర్యటనలో భాగంగా ధర్మారం మండలం నంది పంప్ హౌస్ డెలివరి సిస్టర్న్ ల సందర్శనకు వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ ప్రజా ప్రతినిధులకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కోటిలింగాలను దర్శించుకొని నంది మేడారం గ్రామానికి చేరుకోవడానికి మార్గం మధ్యలో ఉన్న ధర్మారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ మంత్రి కు ఈశ్వర్ తో పాటు నాయకులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు. ధర్మారం నుంచి నంది మేడారంలోని నంది పంపు హౌస్ డెలివరి సిస్టర్న్ ల దాకా భారీ కార్లు, ద్విచక్ర వాహనాలతో పార్టీ నాయకులు ర్యాలీగా వెళ్లారు. నాయకుల పర్యటనతో గులాబీ పార్టీలో కొత్త జోష్ వచ్చినట్లు కనిపించింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వెల్గటూర్ ఆగస్టు02 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ 1996-97 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బాల్య మిత్రులంతా ఒకే చోట చేరి చిన్న నాటి జ్ఞాపకాలు క్లాస్ రూమ్ ముచ్చట్లు గుర్తు చేసుకున్నారు. 30 ఏళ్లు దాటిన సందర్భంగా మళ్లీ ఇలా కలవడం మరువలేని అనుభూతి వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా పూర్వ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఎ. చంద్రయ్య, ఉపాధ్యాయులు బంగారయ్య, లింగయ్య, రవీందర్ ను శాలువాతో సన్మానించడం జరిగింది. తమ దగ్గర చదువుకున్న విద్యార్థులు ఈ రోజు ఇంత గొప్పగా ఉన్నందుకు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో మంచి హోదాలో ఉండాలని గుర్తు చేశారు.




# స్నేహమేరాజీవితం స్నేహమేరా జీవితం

## ఫ్రెండ్షిప్ డే వేడుకలు

## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్,ఆధ్వర్యంలో

**తొర్రూర్ ఆగస్టు 2 ( నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రవణ్ కుమార్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సోమ రాజశేఖర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కల్లూరి నాగేంద్ర చారి సభ్యులు ప్రజా ప్రతినిధులు, పాల్గొన్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి ఫ్రెండ్షిప్ బ్యాండ్ లు కట్టి స్నేహితులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ స్నేహమనేది స్వచ్ఛమైన బంధం అని కులమతాలకు అతీతంగా మనుషులను కలిపే శక్తి స్నేహానికి మాత్రమే ఉందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొని ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




# ఖమ్మం ఫ్లవర్స్ అండ్ కేక్స్ ప్రారంభించిన డాక్టర్ కూరపాటి ప్రదీప్

## - హాజరైన పలువురు ప్రముఖులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 2**







ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్డులో ఖమ్మం ఫ్లవర్స్ అండ్ కేక్స్ షాపు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగరంలో ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎడ్లపల్లి రమేష్ పులిపాటి విద్యాసంస్థల అధినేత డాక్టర్ పులిపాటి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర నాయకులు మాజీ కార్పొరేటర్ కమర్తపు మురళి పలువురు ప్రముఖులు హాజరై ఈ సందర్భంగా ఖమ్మం ఫ్లవర్స్ అండ్ కేక్స్ షాపు నిర్వాహకులు నాగార్జున- ఐశ్వర్య లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులు నాగార్జున ఐశ్వర్య లు మాట్లాడుతూ మా వద్ద ఫ్లవర్ బొకేస్ గిఫ్ట్ ఆర్టికల్స్ బర్త్డే డెకరేషన్ ఐటమ్స్ బర్త్డే కేక్స్ అన్ని రకాల సేవలు ఖమ్మం జిల్లా ప్రజలు అందుబాటులో ఉంటాయని వినియోగించుకోవాలని తెలిపారు.

# ఖమ్మం నగర మార్బుల్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 2**

ఖమ్మం ఆగష్టు:02 ప్రజా సంచలన తీర్పు:బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ఖమ్మం నగర మార్బుల్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు అట్టహాసంగా జరిగాయి . ఉదయము 9 గంటలకు పోలింగ్ ప్రారంభమై ఒంటిగంట వరకు జరిగింది . అనంతరం రెండు గంటల తర్వాత జరిగిన కౌంటింగ్ లో అధ్యక్షుడుగా ఎస్.కె జానీ మియా , ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె గోరేమియా , కోశాధికారిగా బాడిస వెంకటేశ్వర్లు గెలుపొందడం జరిగింది . ఈ ఎన్నికలను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ నిర్దేశకత్వంలో నిర్వహించడం జరిగింది . ఈ ఎన్నికల కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దోనోజు లక్ష్మయ్య , భుజం శ్రీనివాసరావు , ఎర్ర మల్లికార్జున్ , అమరబోయిన లింగయ్య , పోతం విశ్వనాథం , పోతం సీతారాములు , బెల్లంకొండ లింగయ్య , గోడ రామ్ బ్రహ్మ గౌడ్ , సారంగి రమణ , పల్లి మోతిరయ్య , రెంటపల్లి మోతీరయ్య , ఎస్కే మౌలానా , నల్లగట్ల నరసయ్య , ఎస్కే మీరా , బొందల రామారావు , వాజీద్ మహబూబ్ పాషా , బూర నరేష్ , మెగిలి నరేష్ , బండి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన అభివృద్ధి పనులను కూల్చివేస్తారా? - మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

## నేను చేసిన అభివృద్ధి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచింది - పువ్వాడ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 2**

ఖమ్మం నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా, అనంతరం మంత్రిగా పనిచేసిన కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, నిర్మించిన ప్రజా ఉపయోగకర నిర్మాణాలను కూల్చివేయాలనే ప్రయత్నం జరుగుతోందా అని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉద్దేశించి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రశ్నించారు. ఆదివారం రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మం అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాల ఆనవాళ్లను చెరిపివేయాలనే ప్రయత్నం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్నారని పువ్వాడ ఆరోపించారు. అయితే ప్రజల గుండెల్లో నిలిచిపోయిన అభివృద్ధి చరిత్రను ఎవరూ చెరిపివేయలేరని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం నగర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మున్నేరు చెక్డ్యాం, సమీకృత జిల్లా కలెక్టరేట్, పోలీస్ కమిషనరేట్ కార్యాలయం, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, ఐటీ హబ్, గోళ్లపాడు ఛానల్, ఆధునిక బస్టాండ్తో పాటు అనేక మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తు చేశారు. ఇటువంటి అభివృద్ధి కట్టడాలను కూడా కూల్చివేస్తారా? అని పువ్వాడ ప్రశ్నించారు. అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా నిరాశపరిచిందని విమర్శించారు. రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేశామని చెబుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గంలోని ఏ గ్రామంలో వంద శాతం రుణమాఫీ జరిగిందో ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణలో ప్రజావ్యతిరేక పాలన సాగిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని, ఆ పాలన విలువ ఇప్పుడు ప్రజలకు మరింత స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బీఆర్ఎస్కు ప్రజల ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు.ఖమ్మం నియోజకవర్గంలో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా దెబ్బతిని అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చెత్త సకాలంలో తొలగించకపోవడంతో దుర్వాసనలు వెదజల్లుతున్నాయని విమర్శించారు. రైతులు విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతుండగా, ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వైద్య సేవలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం నగరంలో తుమ్మల పాలనలో అవినీతి, అక్రమాలపై వార్తలు వెలువడుతున్నాయని పేర్కొంటూ, ప్రభుత్వం వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత







దూషణలకు దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజా సమస్యలకు సమాధానం చెప్పాల్సింది పోయి వ్యక్తిగత విమర్శలకు పాల్పడటం అధికార పార్టీ అసహనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదని, ప్రజలే అంతిమ నిర్ణేతలని, తగిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా మహంకాళి బోనాల ఉత్సవాలు

## - ఇబ్రహీంపట్నం బీరప్ప గుడి, ఓం శక్తి నగర్‌లో తొలిసారి ఘనంగా వేడుకలు

**ఇబ్రహీంపట్నం, 02 ఆగస్టు నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు తెలంగాణ నలుమూలలా అమ్మవారి జాతరలు ప్రారంభమవుతాయి. ఈ సంప్రదాయానికి అనుగుణంగా రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీరప్ప గుడి, ఓం శక్తి నగర్ కాలనీ లో మహంకాళి బోనాల ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కాలనీ ఆవిర్భవించిన నాటి నుండి తొలిసారిగా బోనాల ఉత్సవాలు జరగడం విశేషం. ఉత్సవాల నిర్వహణ బాధ్యతలను దన్నే రాజు ఆధ్వర్యంలోని యువకులు, కాలనీ పెద్దలు సమిష్టిగా తీసుకున్నారు. ఉదయం నుండే కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు కొత్త చీరలు ధరించి, పసుపు, కుంకుమ, పూలతో అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకున్నారు. డప్పుల చప్పుళ్లు, పోతురాజుల వీర నృత్యాలు, కోలాటాల మధ్య ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఈ బోనాల ఉత్సవాలకు మాజీ కౌన్సిలర్ మమత ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనం సమర్పించి, నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, కాలనీలో శాంతి సుభిక్షాలు ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, భాస్కర్ నాయక్, ధనపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, కృష్ణ గౌడ్, మంకాల శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట గిరి తదితర నాయకులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. కాలనీ మొత్తం తోరణాలు, రంగ వల్లులతో సరికొత్త శోభను సంతరించుకుంది. అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను మమత ఆనంద్ కుమార్ అభినందించారు. రానున్న రోజుల్లో ప్రతి ఏటా ఇంకా ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో కాలనీ అభివృద్ధి చెందాలని భక్తులు మొక్కులు చెల్లించారు.



# కుల సంఘాలకు సామాజిక బాధ్యత ఉంది

- అర ఎకరం స్థలం ఇచ్చిన మాజీ మంత్రి హరీష్ కు కృతజ్ఞతలు
- త్వరలోనే సిద్దిపేట లో పెరిక భవన్ నిర్మాణం ప్రారంభం
- పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గటిక విజయ్ కుమార్

**సిద్దిపేట బ్యూరో, నేషనలిస్ట్ వాయిస్ :**

సమాజంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఆయా కుల సంఘాలు కూడా బాధ్యతగా తీసుకొని తమ వర్గాల సంక్షేమం- అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు డాక్టర్ గటిక విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆయా సామాజిక వర్గాల్లోని పేదలను ఆదుకుంటూనే భావితరాలకు బాట చూపే కార్యక్రమాలు కుల సంఘాలు అమలు చేయాలని సూచించారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని సామాజిక వర్గాలకు ఆదర్శంగా నిలవడం గర్వకారణంగా ఉందని ఆయన చెప్పారు. సిద్దిపేట జిల్లా పెరికకుల సంఘం సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షుడు పిన్నని రాధా కిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి గటిక విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం కుల ఆత్మగౌరవ భవనాల కోసం హైదరాబద్ లో స్థలాలు కేటాయించిందని, కానీ భవనాల నిర్మాణానికి నిధులు ఈనాటికి విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ నిధుల ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో అర్హులకు అందడం లేదని, కుల సంఘాల సమన్వయంతో కార్యక్రమాలు చేపడితే తప్పక విజయవంతం అవుతాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం తమ కులంలోని పేదలు, విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. 51 సంవత్సరాలుగా ఖైరతాబాద్ చౌరస్తాలో పెరిక భవన్ నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థులకు విద్యా- వసతి -భోజనం కల్పిస్తున్నట్లు వివరించారు. కోకాపేటలో అద్భుతమైన రీతిలో ఆత్మగౌరవం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఎల్బీనగర్ లో బాలికల కోసం ప్రత్యేకంగా హాస్టల్ నిర్మిస్తున్నామని చెప్పారు. పెరిక పరపతి సంఘం ద్వారా అవసరమైన వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నామని పెరిక సంక్షేమ సమితి ద్వారా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నామని వివరించారు. రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షుడు మద్ద లింగయ్య, ప్రత్యేక ఆహ్వానితుడు భూసాని శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కీత విజయ్ కుమార్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మార్త సత్తయ్య, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం కిషన్ తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.




**-సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా లక్కరుసు సుధాకర్**

సిద్దిపేట జిల్లా పెరిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా లక్కరుసు సుధాకర్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కారు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ముత్తినేని రాజు, యువజన విభాగం అధ్యక్షుడిగా అటిక వంశీ, ప్రధాన కార్యదర్శిగా భూసాని సాయి ఎన్నికయ్యారు. అన్ని గ్రామాల ప్రాతినిధ్యంతో త్వరలోనే జిల్లాస్థాయి పూర్తి కార్యవర్గం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**-మాజీ మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపిన సమావేశం**

సిద్దిపేటలో హైదరాబాద్ ప్రధాన రహదారి వెంట పెరిక కుల భవన నిర్మాణానికి అర ఎకరం స్థలం కేటాయించడానికి కృషిచేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారికి సమావేశం కృతజ్ఞతలు తెలిపింది ఈ స్థలంలో త్వరలోనే పెరిక భవన్ నిర్మించాలని సమావేశం తీర్మానించింది. భవన నిర్మాణానికి కూడా తన వంతు సహాయం అందిస్తానని చెప్పిన హరీష్ రావుకు ధన్యవాదాలు తెలిపింది.

# పెద్ద చెరువు గండిని తక్షణమే పుడ్చాలి

- గంగపుత్ర సంఘం అధ్యక్షుడు సుంకెట విజయ్

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్ (ఆగస్టు02)**

మెట్ పల్లి పెద్ద చెరువు గండిని తక్షణమే పుడ్చాలని గంగపుత్ర సంఘం అధ్యక్షుడు సుంకేట విజయ్ అన్నారు.ఆదివారం విలేకరుల సమావేశంలో ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పెద్ద చెరువుకు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సమృద్ధిగా నీరు చేరినప్పటికీ,చెరువు పూర్తిగా నిండకముందే గండి కొట్టి నీటిని వృథాగా విడుదల చేయడం వల్ల గంగపుత్రుల జీవనోపాధికి తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల అనంతరం చెరువులో గంగపుత్రులు చేప పిల్లలను వదిలారని,అయితే అధికారులు గండి కొట్టడంతో నీటితో పాటు చేప పిల్లలన్నీ కొట్టుకు పోయాయనన్నారు.చెరువు పూర్తిగా నిండిన తర్వాత మత్తడి ద్వారా నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నప్పటికీ, ముందుగానే గండి కొట్టడం వల్ల గంగపుత్రులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.అందువల్ల తక్షణమే చెరువుకు ఏర్పడిన గండిని పూడ్చి,నీరు మత్తడి ద్వారా మాత్రమే వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.అలాగే చేప పిల్లలు పట్టుకుపోవడంతో నష్టపోయిన గంగపుత్ర కుటుంబాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.





# జిల్లా కేంద్రంలో ఉన్న బంజారా భవనం అభివృద్ధి కి , మౌలిక సదుపాయలకు నా వంతు కృషి చేస్తా - మాలోత్ రాందాస్ నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 2**

ఖమ్మం : బంజార భవనంలో ఆదివాసి కాంగ్రెస్ పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ బిక్షపతి రాథోడ్ మరియు జి ఎల్ ఎస్ జేఏసీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్ , టీజీ టీటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు రామారావు , బాలసింగా , మంగీలాల్ వీల ఆద్వర్యంలో బంజారు ల కుల పెద్దలు , గిరిజన లంబాడీ ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘాల సమక్షంలో బంజార ఆత్మీయ సన్నాహక సమావేశాని ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజార సమాజం విద్య , ఉద్యోగం , సామాజిక అభివృద్ధి రంగాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు . సమాజ అభివృద్ధికి ఉద్యోగులు , ఉపాధ్యాయులు , యువత , కుల పెద్దలు అందరూ ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు . గిరిజనుల సంక్షేమం , విద్య , ఉపాధి అవకాశాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు . గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు వారి ఆర్థిక , సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు . బంజార సమాజ ఐక్యతే వారి బలమని , సమాజ ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు . సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి , వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు . ఈ సమావేశాన్ని ఉద్దేశించి వచ్చిన బంజర నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ లో ఏజెన్సీ ప్రాంత జిఓ నంబర్ 3 గురించి ప్రస్తావించి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లను ఒప్పించి ఏజెన్సీ ప్రాంత గిరిజనుల ప్రాణ వాయువు అయినా జిఓ 3 స్థానంలో కొత్త జిఓ వచ్చేలా అసెంబ్లీ లో తీర్మానం చేయించాలని కోరారు . జిఓ 33 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 10% ఎస్టీ రిజర్వేషన్ పకడ్బందీగా అమలు చూడాలని అన్నారు . ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న బంజారా భవన్ డెవలప్ మెంట్ కోసం 10 కోట్లు బడ్జెట్ కేటాయించేలా చూడాలని కోరారు . గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా కేంద్రాలలో ఉద్యోగ అవకాశం కోసం ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని తెలిపారు . ప్రతిది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోత్ రామారావు , భూక్యా వీరభద్రం , బానోత్ కిషన్, ఇస్లావత్ భీముడు , ఇస్లావత్ ప్రతాప్ , బాల్ సింగ్ , మంగిలాల్ జాదవ్ , పోరిక రాము, సాయి నాయక్ , సుశీల , దేవ్ లా నాయక్ , నగేష్ , బన్సీలాల్ , ఈర్య , బానోత్ రామ్ మూర్తి , దేవేందర్ , శ్రీను , చౌహాన్ , నాగు , తులసీరామ్ , బాలాజీ నాయక్ , శంకర్ , భద్రు నాయక్ , కృష్ణ , వీరన్న , వెంకన్న , ఈర్య , రవి , నరేష్ , కిషోర్ , గిరిజన లంబాడీ ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు , కుల పెద్దలు , ప్రజాప్రతినిధులు , నాయకులు , యువత మరియు పెద్ద సంఖ్యలో బంజార సమాజ సభ్యులు పాల్గొన్నారు .





# జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతవరకైనా పోరాడుతా..

పెండింగ్ ఇన్సూరెన్స్ డబ్బులు సొంతంగా చెల్లిస్తా

హుజూరాబాద్‌లో ఘనంగా టీయూడబ్ల్యూజే కరీంనగర్ జిల్లా కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం

**హుజూరాబాద్ఆగస్టు 02 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

జర్నలిస్టుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని, వారికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజూరాబాద్‌లోని మధువని గార్డెన్స్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, కమలాపూర్ మండలాలకు చెందిన జర్నలిస్టులకు ఇళ్ల పట్టా భూములు ఇప్పించామని గుర్తు చేశారు. అయితే, హుజూరాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన పట్టా భూములపై కొంతమంది కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసులు వేసి అడ్డంకులు సృష్టించారని ఆయన ఆరోపించారు. జర్నలిస్టులకు ఆ భూములను తిరిగి అందించేలా ప్రభుత్వంతో పోరాడేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, వారి హక్కులను కాపాడేందుకు ఎంతవరకైనా పోరాడుతానని హామీ ఇచ్చారు. అలాగే, కొంతమంది జర్నలిస్టులకు పెండింగ్‌లో ఉన్న ఇన్సూరెన్స్ డబ్బులను తానే సొంతంగా చెల్లిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని కొనియాడారు. వారి సంక్షేమం కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా నాయకులు, హుజూరాబాద్ నియోజకవర్గ విలేకరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఆషాడ బోనమెత్తిన కొత్తగూడెం పట్టణం

వైభవంగా బూడిదగడ్డ బస్తీ మహంకాళి బోనాలు

భవాని అయ్యగారి ఆధ్వర్యంలో బోనాల జాతర

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 02.**

కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బూడిదగడ్డ బస్తీలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి ఆషాఢ మాస బోనాల జాతర ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.జాతర సందర్భంగా ఆలయంలో నరేంద్ర భవాని ఆధ్వర్యంలో పూజారులు కటకం సాయి ప్రవీణ్ శర్మ, చావలి భాను కుమార్ శర్మ, కపిలవాయి అనిల్ కుమార్ శర్మ, రఘునాథ ఆచార్యులు ప్రత్యేక పూజలు, చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన పూజా కార్యక్రమాలు ఆలయానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చాయి.కొత్తగూడెం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనాలతో ఊరేగింపుగా వచ్చి వారి వారి మొక్కులను చెల్లించుకున్నారు మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి బోనాలు సమర్పించారు. శివసత్తుల పూనకాలు, భక్తుల నృత్యాలు, హారతులు, జై మహంకాళి నినాదాలతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో మార్మోగింది.ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేశారు.జాతర సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బాల పాసి, సత్యనారాయణ పాసి, హీరా పాసి, బాబా దిన్ పాసి ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీ స్థాయిలో 'నారాయణ సేవ' మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించగా, బౌన్సర్లు క్యూలైన్ల ద్వారా భక్తులను క్రమపద్ధతిలో దర్శనానికి పంపిస్తూ సాఫీగా అమ్మవారి దర్శనం జరిగేలా చర్యలు చేపట్టారు. మొత్తం జాతర ప్రశాంత వాతావరణంలో, భక్తుల కోలాహలం మధ్య



# జాతీయ కరాటే లో తెలంగాణకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి ఆగస్టు 02**

బెంగళూరులో నిర్వహించిన 15వ షోటోఖాన్ జాతీయ కరాటేఛాంపియన్‌షిప్2026లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన జీవీఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ను కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ మునీర్ పాషా ఓడరియో కరాటే చీఫ్ రాజశేఖరన్ ట్రోఫీని జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్.గోపాల్ రెడ్డికి అందజేశారు.ఈ పోటీలలో అకాడమీ నుంచి 24 మంది విద్యార్థులు కటా, కుమితే విభాగాల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు.కటా విభాగంలో 15 బంగారు పతకాలు, 9 రజత పతకాలు, కుమితే విభాగంలో 23 బంగారు పతకాలు,1 రజత పతకం సాధించారు. మొత్తంగా 38 బంగారు పతకాలు, 10 రజత పతకాలు గెలుచుకుని తెలంగాణ రాష్ట్రానికి, జీవీఆర్ కరాటే అకాడమీకి జాతీయ స్థాయిలో మరోసారి ఘన విజయాన్ని అందించారని అకాడమీ డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి తెలిపారు.21 సంవత్సరాల బ్లాక్ సీనియర్ బాలికల బెల్ట్ కేటగిరీలో జి.అమృతరెడ్డి కటా,కుమితే విభాగంలో బంగారు పతకం 19 సంవత్సరాల సీనియర్ బాలికల బ్లాక్ బెల్ట్ కేటగిరిలో జి.గన సంతోషిని రెడ్డి కటా,కుమితే విభాగంలో బంగారు పతకాలు -17 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ -70 కేజీల బాలికల క్యాటగిరి ద్వైత కటా రజత పతకం, కుమితే: బంగారు పతకం సాధించారు. జాతీయ స్థాయిలో తెలంగాణకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన అందరు క్రీడాకారులను అకాడమీ డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి, కోచ్‌లు, తల్లిదండ్రులు అభినందించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలోనూ మరిన్ని విజయాలు సాధించి తెలంగాణకు, దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.



# గులాబి గూటికి 40 మంది యువకులు

## జావిద్ ఖాన్ ఆధ్వర్యంలో చేరికలు

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి...

### ఆహ్వానించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి ఆగస్టు 2**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లకు చెందిన సుమారు 40 మంది యువకులు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. మాజీ కో-ఆప్షన్ సభ్యులు నాజియా జావిద్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమం పీర్జాదిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి యువతకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతలోనే ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు.
అలాగే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువతకు ఉపాధి, ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు ప్రాధాన్యత కల్పిస్తూ టీ-హబ్ వంటి అంతర్జాతీయ స్థాయి వేదికలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. యువత తమ ప్రతిభను ప్రపంచానికి చాటుకునే అవకాశాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించిన ఆయనడ రైతులు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా యువత మళ్లీ బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతోందని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న పోరాటానికి యువత మద్దతు తెలుపుతోందని, అందుకే పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని జక్క వెంకట్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూడ తెలంగాణ అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, మధుసూదన్ రెడ్డి,కౌడేపోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనారిటి అధ్యక్షులు జిలాని






పాషా, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, పింగళి జోగిరెడ్డి, బుల్లెట్ శంకర్, ప్రవీణ్ రెడ్డి, వెంకట్,చిర్ర సంతోష్, సుభాన్, గోపాల్ రెడ్డి, పన్నాభాయ్, అమర్ పటేల్, అజ్జార్ అహ్మద్, సయ్యద్ అబ్రార్, సమీఉద్దీన్, అజ్జార్ ఖాన్, సయ్యద్ అర్బాజ్, సయ్యద్ ఇల్యాస్, మహ్మద్ పర్వేజ్ ఆలం, సొహైర్ హుస్సేన్, రహీమ్ ఖాన్, మహ్మద్ పాషా, సమీర్ ఖాన్, రేహాన్, షేక్షమీర్ హుస్సేన్, రియ్యాన్ హుస్సేన్, షఫీ హుస్సేన్, ఒగ్గు మధు, ఖలీక్ హుస్సేన్, షాకిర్ ఖాన్, సుఫియాన్ హుస్సేన్, తయ్యబ్ అన్సారీ, ఎం.డి. మూసా, జీషాన్, షహ్నవాజ్, సల్మాన్, ఫైజాన్, గణేష్ స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల సంబరాల్లో ఎత్తరి మారయ్యకు ఘన స్వాగతం

- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు అంతా సుఖసంతోషాలతో జీవించాలి

- టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2(నేషనలిస్ట్ వాయిస్ ):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా సాగుతుండగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ తాండా2లో నిర్వహించిన బోనాల వేడుకల్లో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) రాష్ట్ర నాయకుడు ఎత్తరి మారయ్య పాల్గొని భక్తులతో మమేకమయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. వేడుకలకు విచ్చేసిన ఎత్తరి మారయ్యకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ తరపున శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోన్నత ఆధ్యాత్మిక వేడుక అని, సమాజంలో ఐక్యత, సామరస్యం, భక్తి భావాలను మరింత బలోపేతం చేసే పండుగగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉత్సవాల్లో మహిళలు బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించగా, యువత సంప్రదాయ కళారూపాలతో వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు. ఈ పండుగతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రవీందర్ నాయక్, శాంత నాయక్, బెంజ్ మ్యాన్, ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ సింగ్, ప్రవీణ్ నాయక్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



## కళాకారుల బోనాల జాతరకు సుగ్రీవుడు ముదిరాజ్ కు ఆహ్వానం పలికిన కళాకారులు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 2(నేషనలిస్ట్ వాయిస్ ):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం దేవేందర్ నగర్ లోని పద్మావతి కన్వెన్షన్ లో ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే కుత్బుల్లాపూర్ కళాకారుల బోనాల జాతరకు ప్రజా జ్వాల ఎడిటర్, తెలంగాణ యూనినార్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూహెచ్ -143) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజును ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఆదివారం కుత్బుల్లాపూర్ కళాకారులు ప్రముఖ కళాకారులు, తెలంగాణ భాషా సాంస్కృతిక సలహాదారులు దరువు అంజన్న ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ లో జరగని విధంగా భారీగా కళాకారుల ప్రదర్శనతో ఆషాడ మాస బోనాల కళాకారుల జాతర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు డప్పు రామస్వామి దుడ్డు రాహుల్ జోగు వెంకట్, ప్రవీణ్, సాయిరాజ్, శివానంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## రాల్లగూడలో అంగరంగ వైభవంగా ఫలహార బండి ఊరేగింపు

### బండి భాగ్యలక్ష్మి, శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జోరుగా బోనాల వేడుకలు

**శంషాబాద్. ఆగస్టు 2. నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ ప్రాంత ప్రజలు సంప్రదాయంగా జరుపుకునే బోనాల వేడుకలు శంషాబాద్ పట్టణంలోని రాల్లగూడలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బండి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున మహిళలు చిన్నపిల్లలు వృద్ధులు అనే తేడా లేకుండా గ్రామస్తులు అందరూ అమ్మవారి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు నైవేద్యం సమర్పించిన అనంతరం సాయంత్రం పలహార బండి ఊరేగింపు నిర్వహించారు. సినీ పక్కి లో జరిగిన ఊరేగింపు కార్యక్రమంలో ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన కళాకారులు చేసినాను నృత్యాలు, కళా ప్రదర్శన అందర్నీ ఆకట్టుకున్నది. అనంతరం దాదాపు రాత్రి 9 గంటల సమయంలో పలహార బండి ఊరేగింపు చేపట్టారు. నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ పట్టణ ప్రముఖులతోపాటు యాదవ సంఘం ప్రముఖులు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ , ఐలబోయిన రమేష్ యాదవ్, నాన్న వాళ్ల కుమారి యాదవ్ . కస్తూరి యాదయ్య ముదిరాజ్ , ప్రశాంత్ కుమార్ యాదవ్. బండి శ్రీధర్ యాదవ్, ఓ, సతీష్, మోహన్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి ని సన్మానించిన దిద్యాల యాదగిరి

**శంషాబాద్. ఆగస్టు 2. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ మండలంలోని పెద్దతుప్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు . మాజీ సర్పంచ్. తెరుపల్లి రమేష్. మాజీ ఎంపీటీసీ . దిద్యల యాదగిరి శంషాబాద్ ఇన్స్పెక్టర్గా నియమితులైన సురేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సురేందర్ రెడ్డి ని ఆదివారం పెద్ద తోపురా గ్రామం మాజీ సర్పంచ్ తేరుపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ దిద్యాల యాదగిరి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఆయనను కలిసిన వారిలో మాజీ వార్డు సభ్యులు దిద్యల జంగయ్య. మాజీ వార్డు సభ్యులు మైల రాములు. మహమ్మద్ హాజీపాష. కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ చేపూరి ప్రవీణ్ కుమార్. తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.



## భగవద్గీత ప్రచార మహిళా రత్నగా బి సునీత

**గంపలగూడెం నేషనలిస్ట్ వాయిస్**

సికింద్రాబాద్ హరిహర కళాభ వన్ లో ఆదివారం నాడు లలిత కళా సమాఖ్య, సామాజిక సేవ సాంస్కృతిక సన్మాన రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి సత్కరించారు. గంపలగూడెం మండలం నుండి భగవద్గీత ప్రచార వైభవ మహిళా రత్నగా బొడ్డు సునీత, వాసవి సేవా సంస్థ వైభవ సామ్రాట్ గా నూకల నాగలక్ష్మిరావ్, ఉత్తమ వ్యాపార సేవా రత్న గా బొడ్డు మురళీకృష్ణ, ఊటుకూరు కోదండ రామాలయం ఉత్తమ కమిటీ చైర్మన్ గా పద్మనాభుని సర్వేశ్వరరావు లను సత్కరించి పురస్కారం అందజేశారు. రుద్రాక్ష వైభవం అధ్యక్షులు డాక్టర్ శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి, ఎమ్మెల్సీ దయానంద గుప్తా, సినీ నటుడు జనార్ధన్ రావు తదితరులు వారిని సత్కరించారు



## ఆర్.బి నగర్ లో కన్నుల పండుగగా బోనాల వేడుకలు

### కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన బోనాల సంబరాలు

**శంషాబాద్. ఆగస్టు 2. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ పట్టణంలోని ఆర్ బి నగర్ కాలనీలో బోనాల వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆర్.బి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం, కాలనీవాసులు కలిసి సంయుక్తంగా నిర్వహించారు . గతంలో ఎన్నడూ లేని విధంగా కాలనీలో బోనాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు తలపై బోనాలు ఎత్తుకొని భాజా భజంత్రీలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలతో పాటు కోడిపుంజులు మేకపోతులు గొర్రె పొట్టేళ్లను సమర్పించుకున్నారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ తో పాటు దేవరంపల్లి బుచ్చిరెడ్డి, కొనమోల శ్రీనివాస్, జీవై ప్రభాకర్, మాజీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, పట్లోళ్ల పాండురంగారెడ్డి, సరికొండ కరుణాకర్ గౌడ్, ఉదయ భాస్కర్ రెడ్డి, గాజుల సురేష్, వెంకట్ రెడ్డి, కార్తీక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆగస్టు 6 సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభను విజయవంతం చేయాలి

### డా. బోడ అనిల్ కుమార్ నాయక్

### ములుగులో పోస్టర్ ఆవిష్కరణ యువత, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపు

**ములుగు జిల్లా , ఆగస్టు02,నేషనలిస్ట్ వాయిస్**







తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల ఆగస్టు 6న నిర్వహించనున్న సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ పోస్టర్‌ను ములుగులో టీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ డా. బోడ అనిల్ కుమార్ నాయక్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బీసీల సాధికారత లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ సంకల్ప సభను విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఆగస్టు 6న మధ్యాహ్నం 12 గంటలకు సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే ఈ సభకు ములుగు నియోజకవర్గ పరిధిలోని యువత, యువ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.సామాజిక న్యాయం కోసం, సమాన అవకాశాల కోసం, బీసీల సాధికారత కోసం నిర్వహిస్తున్న ఈ సభ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి తీసుకురావాలని, ఇందుకోసం ములుగు ప్రాంత నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సందీప్, అభిషేక్, రాజేష్, ప్రవీణ్, రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656